జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :220 పేజీలు 8 వెల : 5 ఆదివారం 20 ఏప్రిల్ 2025







## గత ప్రభుత్వానికి చెత్తపన్నుపై ఉన్న శ్రద్ధ

# పారిశుద్ధ్యంపై లేదు

నెల్లూరు: ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్ నిర్వహించుకుందామని మంత్రి నారాయణ తెలిపారు. స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్‌లో భాగంగా నెల్లూరులో వేలాది మందితో ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత శుభ్రమైన రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. ఆలోచనలు, పరిసరాలు, ఇల్లు అన్నీ పరిశుభ్రంగా ఉంటేనే అంతా స్వచ్ఛంగా ఉంటుందని చెప్పారు. “ప్రజలందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ దివస్ నిర్వహిస్తున్నాం. గత ప్రభుత్వంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త దర్శనమిచ్చేది. ఆ ప్రభుత్వం కూడా చెత్త ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంది. జగన్ సర్కార్ చెత్తపన్నుపై పెట్టిన శ్రద్ధ పారిశుద్ధ్యంపై పెట్టలేదు. మున్సిపాలిటీ నిధులను కూడా దారి మళ్లించారు. పన్నుల ద్వారా వచ్చే మొత్తాన్ని మున్సిపాలిటీల అభివృద్ధికే వెచ్చించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. 123 మున్సిపాలిటీలు స్వచ్ఛతలో దూసుకెళ్తున్నాయి” అని నారాయణ తెలిపారు. అంతకు ముందు నెల్లూరులోని వీఆర్సీ సెంటర్ నుంచి నర్తకీ సెంటర్ వరకు వేలాది మందితో ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర నినాదాలతో ట్రంక్ రోడ్డు హోరెత్తింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, ఎన్టీఆర్ విగ్రహాలకు నారాయణ పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

**ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్ నిర్వహించుకుందామని మంత్రి నారాయణ తెలిపారు. స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్‌లో భాగంగా నెల్లూరులో వేలాది మందితో ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.**

# ‘నంబర్ 2 నుంచి 2 వేల స్థానానికి పడిపోయా’



అమరావతి: వైకాపా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఆ పార్టీలో తన స్థానం నంబర్ 2 నుంచి 2 వేలవ స్థానానికి పడిపోయిందని.. నంబర్ 2 అనేది మిథ్య అని అప్పుడే గ్రహించానని వైకాపా మాజీ నేత, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు. ‘చాలా అవమానాల పాలయ్యా. కోటరీ వేధింపులు తట్టుకోలేకపోయా. జగన్ మనసులో స్థానం లేదని గ్రహించి ఆ వేదనతోనే పార్టీని వీడా. మరే కారణం లేదు’ అని చెప్పారు. మద్యం కుంభకోణంలో సిట్ విచారణకు హాజరైన ఆయన బయటకొచ్చాక విలేకర్లతో మాట్లాడారు.‘యూట్యూబ్, శాటిలైట్ ఛానళ్లు సాయిరెడ్డి నంబర్ 2 అంటున్నాయి. ప్రాంతీయ పార్టీల్లో నంబర్ 2 అనేది ఉండదు. మా పాత పార్టీ (వైకాపా) అధ్యక్షుడు స్వయంగా చెప్పారు. 1 నుంచి 100 వరకు ఎవరూ ఉండరు. 101 నుంచే ఉంటుంది. 2014 నవంబరు నుంచి 2019 మే 28 వరకూ వైకాపాను ఒంటిచేత్తో మోశా. జగన్‌మోహన్‌రెడ్డి, ప్రశాంత్ కిషోర్‌తో ప్రణాళిక రూపొందించి.. మిగతా వారిని సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు నడిపించా. అప్పుడూ పార్టీలో నంబర్ 2ని అని భావించలేదు. విజయసాయిరెడ్డి రూ.వేల కోట్లు దోచేశారని, ఎప్పటికైనా వెన్నుపోటుదారుడవుతాడని, మిమ్మల్ని స్థానభ్రంశం చేస్తాడని జగన్‌కు ఆయన చుట్టూ ఉన్న కోటరీ సభ్యులే చాడీలు చెప్పారు. ఆయన మనసు మార్చి 2వ స్థానం నుంచి తగ్గించి 2 వేల స్థానంలో నిలబెట్టారు. పదవులన్నీ కట్ చేయించారు’ అని పేర్కొన్నారు.

‘పార్టీలో నంబర్ 2గా ఉన్న వ్యక్తి విశ్వాసఘాతుకానికి పాల్పడ్డారని, విడిపోయారని.. జగన్‌ను మోసం చేశాడని పదేపదే యూట్యూబ్ ఛానళ్లలో మా వాళ్లే చెప్పిస్తున్నారు. కొన్ని పెయిడ్ ఆర్టికల్స్ కూడా ఉన్నాయి. కంపెనీ ఏర్పాటు నుంచి సాక్షి ఛానల్ ప్రారంభం వరకు అన్నీ నేనే చూశారు. అలాంటి ఛానల్‌లో కేఎస్ఆర్ లైవ్‌షోలో.. వ్యవసాయం చేసుకునే ముసలివాడికి రాజకీయాలెందుకు అని నాపై వ్యాఖ్యానాలు చేస్తున్నారు. పార్టీకి రాజీనామా చేసిన రోజు, సీఐడీ నన్ను పిలిచిన రోజు మాత్రమే బయటకొచ్చి మాట్లాడానని ఆయన తెలుసుకోవాలి’ అని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

**ఎంపీగా తిరిగి రావాలనుకోవడం లేదు..**

‘భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా నన్ను నియమిస్తున్నారని, ఇతర రాష్ట్రానికి ఇన్‌ఛార్జిగా పంపిస్తున్నారని, తిరిగి రాజ్యసభకు ఎంపిక చేస్తున్నారని రకరకాలుగా విలేకరులే ఊహించుకుంటున్నారు. నేనెప్పుడూ ఎంపీ కావాలని అడగలేదు. ఇప్పుడు తిరిగి రావాలనుకోవడం లేదు. రాజకీయాల్లోకి తిరిగి రావడం నా ఇష్టం. ఎవరి అనుమతి అవసరం లేదు. వ్యవసాయం వదిలేసుకోవాలన్నా, వ్యాపారంలో ప్రవేశించాలన్నా ఎవరి అనుమతి అవసరం లేదు. భగవంతుడు డబ్బులిస్తే విలువైన మంచి ఛానల్ పెడతా. రాజకీయాల్లోకి తిరిగిరావాలని ప్రజలు అడిగితే అప్పుడు వస్తా’ అని వివరించారు



2వ

## గాజాపై బాంబుదాడి

70మంది పాలస్తీనియన్ల మృతి



2వ

## గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం

కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం

మా వ్యూహాలు మాకున్నాయి: రాహుల్



**చెత్తా చెదారంతో అపవిత్రం చేయవద్దు**

**ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని పాటించాలి**

**స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమంలో అదనపుఇవో**

## తిరుమల పవిత్రతను

# కాపాడండి

తిరుమల:పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలలో భక్తులు తాము ప్రయాణం చేసే వాహనాల నుండి రోడ్లపై చెత్తను విసరడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం ఉదయం మొదటి ఘాట్ రోడ్ లోని కుంకాల పాయింట్ వద్ద ఆయన సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తిను బండారాలు, వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తున్నారని చెప్పారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్త పోగయ్యిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటి ఘాట్ రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 400 మంది టీటీడీ సిబ్బందితో పాటు-పోలీసులు,తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో భాగమయ్యారని చెప్పారు. చెత్తను శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో రోడ్డుపై చెత్త విసరకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులందరూ ఆ డస్ట్ బిన్ లలో చెత్త వేయాలి తప్పా వాహనంలో ప్రయాణిస్తూ రోడ్డుపై చెత్త విసరడం మంచి పద్ధతి కాదని అన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచేందుకు 6వేల మంది సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, వారి కృషిని, తిరుమల పవిత్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాల నుండి బయటకు చెత్త విసరడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకుని, స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా దిగువ ఘాట్ మార్గంలో ఎనిమిది ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్త తొలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ- డైరెక్టర్ శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, వీజీవోలు సురేంద్ర, సదాలక్ష్మి, ఇతర పోలీసు అధికారులు, పలు శ్రీవారి సేవకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.



2వ

## కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు

జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ట స్టేషన్

గుంటూరు రేంజ్ అధికారులతో హోంమంత్రి సమీక్ష



2వ

## అవిశ్వాసం గెలిచినా.. విశ్వాసం కోల్పోయారు

మేయర్ పీఠంతో భూములు కాజేసే యత్నం

మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు

ఉదయం



## చర్యలు అందరిపైనా..తనపైనేనా మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా సహకరించినట్లు– చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు– తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు– స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీ–÷–వట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ– అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ–సులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.

## అభివృద్ధిలో ప్రపంచంతో తెలంగాణ పోటీ



ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ–పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ–, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు–తో ప్రపంచంతోనే మనం పోటీ–పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# మరోమారు హైడ్రా దూకుడు

హైదరాబాద్: హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు.

ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు– సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు

గుంటూరు:కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాని కూడా అన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో అధికారులతో సమీక్ష నిర్వహించారు హోంమంత్రి.. గుంటూరు, రాజధాని అమరావతి, హైకోర్టు, పొలిటికల్ పార్టీల ఆఫీసులు ఈ ప్రాంతంలో ఉన్నాయని.. పల్నాడులో ఫ్యాక్షన్ కొన్నిచోట్ల ఉంది.. నలభై గ్రామాల్లో ఫ్యాక్షన్ కనిపిస్తుందన్నారు.. ఇక, సైబర్ క్రైమ్ ప్రకాశం జిల్లాలో జీరో వెల్లడించారు. గుంటూరు జిల్లాలో అనేక కేసుల్లో రికవరీ బాగుందన్న ఆమె.. పోలీసుల భద్రత చూడాల్సిన అవసరం ఉంది. గుంటూరు జిల్లాలో పోలీసులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇక, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముప్పై పోక్సో కేసుల్లో శిక్షలు పడ్డాయని హోం మంత్రి అనిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 కోట్లు– ఖర్చు పెట్టి సీసీ



కెమెరాలు ఏర్పాటు చేశాం. పబ్లిక్, ప్రైవేట్ ప్లేసులలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు.. మరోవైపు, బాపట్ల సముద్రతీరప్రాంతంలో డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రజల రక్షణే భద్రతగా పోలీసులు పనిచేస్తున్నారు. కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రమోషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి... వాటిపై దృష్టి పెడతామన్నారు.. గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా అక్కడ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి చీపురు పట్టారు. పారిశుద్ధ్య సిబ్బందిని అభినందించారు.

# గాజాపై బాంబుదాడి

### 70మంది పాలస్తీనియన్ల మృతి



గాజా: ఇజ్రాయిల్ సైన్యం గాజాపై మరోసారి బాంబుదాడికి పాల్పడింది. శుక్రవారం ఇజ్రాయిల్ సైన్యం గాజాలోని ఓల్డ్ సిటీ తుఫాతో సహా పలు ప్రదేశాల్లో ఇళ్లపైనా, సహాయక శిబిరాలపైనా బాంబు దాడికి పాల్పడింది. ఈ దాడి వల్ల 70 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందినట్లు వైద్య వర్గాలు మీడియాకు వెల్లడించాయి. ఇజ్రాయిల్ పాల్పడుతున్న వరుస దాడులవల్ల పాలస్తీనా ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. తక్షణమే గాజా ప్రజలకు ఆహారం అవసరం అని.. తక్షణమే వారికి ఆహారాన్ని అందించాలని ఐక్యరాజ్యసమితి యొక్క ఆహార కార్యక్రమం అత్యవసర హెచ్చరికను జారీ చేసింది. కాగా, ఇజ్రాయిల్ బాంబు దాడుల వల్ల పాలస్తీనా ప్రజలు మానసికంగా ఎంతో కుంగిపోయారు. ఇజ్రాయిల్ దిగ్బంధనం వల్ల ప్రజలు వారి పిల్లలకు కనీసం ఆహారం కూడా పెట్టు–కోలేని దీనావస్థలో ఉన్నారని గాజాలోని మీడియా ప్రతిధి తెలిపారు.

# అవిశ్వాసం గెలిచినా..విశ్వాసం కోల్పోయారు

విశాఖపట్టణం: గ్రేటర్ విశాఖ మేయర్ పీఠాన్ని కూటమి దక్కించుకున్నా ప్రజల మనసుల్లో మాత్రం కూటమి ఓడిందని మాజీమంత్రి వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ అన్నారు. మేయర్ పీఠాన్ని అడ్డం పెట్టుకుని అప్పనంగా భూములు దోచుకునే కార్యక్రమంలో కూటమి నేతలు ఉన్నారని విమర్శించారు. వైసీపీ మేయర్‌పై అవిశ్వాస పరీక్షలో ఓటమిపాలయ్యారు.. అయితే, మేయర్ మీద అవిశ్వాసం గెలిచారు.. కానీ, విశాఖ ప్రజల మనసుల్లో విశ్వాసం కోల్పోయారు అంటూ వ్యాఖ్యానించారు. విశాఖ మేయర్ ఎన్నికల్లో పరిణామాలపై ఆయన స్పందిస్తూ.. బలం లేకుండా అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశారని.. ధర్మం, న్యాయం గురించి మాట్లాడే హక్కు కూటమి నాయకులకు లేదని దుయ్యబట్టారు.. అయితే విప్ ఉల్లంఘించిన వారి పదవులు పోవడం ఖాయం అన్నారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళకు మా నాయకుడు జగన్.. మేయర్ పదవి ఇచ్చారు.. కానీ, ప్రత్యేక విమానాలు ఏర్పాటు– చేస్తామని ప్రలోభ పెట్టారని మండిపడ్డారు. ఇక, 99 పైసలకే విశాఖ భూములను ఇష్టానుసారంగా కట్టబడుతున్నారు.

ఇదే తరహాలో భూముల కట్టబెడతామని మంత్రి నారా లోకేష్ చెప్తున్నారు.. అసలు టీ–సీఎస్ విశాఖ రాకముందే భూములు అప్పనంగా కట్టబెడుతున్నారని విమర్శించారు.. విశాఖ మేయర్ పీఠం చేతిలో ఉంచుకొని విశాఖను దోచుకోవాలను చూస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. జీవీఎంసీ మేయర్ పై అవిశ్వాస పరీక్షపై స్పందించిన వైసీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు.. కూటమి చావు బతుకుల మీద మ్యాజిక్ ఫిగర్ చేరుకుంది.

చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు గెలిచారు. కుట్రలు, కుతంత్రాలకు తెర తీశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని మండిపడ్డారు.. విలువలు విశ్వాసనీయత లేని వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళను జగన్ కూర్చోబెట్టారు.. కూటమిని తట్టుకొని నిలబడ్డ వైసీపీ కార్పొరేటర్లకు చేతులెత్తి నమస్కరిస్తున్నాం అన్నారు.. జగన్ సీఎంగా ఉన్నా టీడీపీ గెలిచిన మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ల పదవులు లాక్కోలేదన్నారు కురసాల కన్నబాబు..



## గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం

**అహ్మదాబాద్:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతిక్థసైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్న ప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ...ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

## కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం



**సిద్దిపేట:** ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు.

అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు– చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు– చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# బెంగాల్లో మమతాబెనర్జీ రాజకీయ కుయుక్తులు !

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా.. అల్లర్లు పదేపదే చోటుచేసుకుంటున్నా..సిఎం మమతా బెనర్జీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది. తరచుగా అల్లర్లు జరుగుతున్నా వాటిని కఠినంగా అణచివేయడం లేదు. ఎప్పుడూ కేంద్రంపై తాచుపాములా బుసలు కొట్టడమే తప్ప అక్కడ శాంతిభద్రతలను కాపాడడంలో మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నారు. ఒకటికాదు..రెండు కాదు వరుస ఘటనలు అక్కడి ప్రశాంతతను దెబ్బతీస్తోంది. ఇదంతా కేవంల రాజకీయ ప్రాపకం కోసం చేస్తున్న ఎత్తుగడగా విమర్శలు ఉన్నాయి. వచ్చే యేడాది ఎన్నికల్లో మళ్లీ గెలవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ కుయుక్తులు పన్నుతున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారు జన్మించిన నేల ఇప్పుడు రక్తసిక్తంగా మారుతోంది. కేవలం రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న మమతకు స్వరాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో మాత్రం శ్రద్ధ లేకుండా పోయింది. అనేక సమస్యలు బెంగాల్‌ను ఆవరించాయి. ప్రధానంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయి. అత్యాచార ఘటనలు పెరిగాయి. బంగ్లా నుంచి చొరబాట్లు పెరిగాయి. అక్రమ వసలదారులు అక్కడ తిష్టవేసి, ఆధార్ సహా అన్నీ పొందుతున్నారు. వారిని తన్ని తరిమేమకుండా వారికి సౌకర్యాలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకున్న తీరు క్షమించరానిది. బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది ఏటా వస్తూనే ఉన్నారు. దీంతో స్థానికంగా అల్లర్లకు వారు కూడా కారణం అవుతున్నారు. మైనార్టీలను బుజ్జగించే పనిలో అక్రమ వలసదారులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమించాయి. సమస్యలను అర్థం చేసుకోకుండా కేంద్రాన్ని దుమ్మెత్తిపోయడం, బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను తిట్టిపోయడంలో మమతా బెనర్జీ ఆరితేరారు. గతేడాది పార్ల మెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు విషయంలో నిజాయితీగా వ్యవహరించలేక పోయారు. అలాగే గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులోనూ కఠినంగా వ్యవహరించలేకపోయారు. ఇవి ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసింది. వీటికితోడు తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి. వీటిని అణచివేయకుండా కేంద్రాన్ని తిట్టిపోస్తూ... వక్ఫ్ చట్టం బెంగాల్లో అమలు కాదని ప్రకటన



చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటనలో దేశవ్యాప్తంగా ఆందోళనలను చెలరేగాయి. కోల్‌కతాలో వైద్యుల నిరసనలు నెలలతరబడి సాగాయి. అయినా సిఎంగా మమతా బెనర్జీ సమర్థంగా వ్యవహరించలేకపోయారు. గత పదేళ్ల కాలంలో మొత్తం వ్యవహారాలను పరిశీలిస్తే కేవలం అధికార యావతప్ప మమతలో మరోటి కానరాదు. తన అధికారం నిలబెట్టుకునే÷–ందుకు ఆమె ఆందోళనలు ప్రోత్సహించడంతో పాటు..వాటిని ఉపేక్షిస్తారు. ఈ క్రమంలో తాజాగా వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. నిజానికి యూపిలాంటి రాష్ట్రాల్లో కూడా అల్లర్లు జరగలేదు. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షీదాబాద్, మాల్దా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడికాయి. ఈ అల్లర్ల వల్ల ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమత హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బెంగాల్లో మమతా బెనర్జీ ముందునుంచీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ వచ్చారు. దీంతో అక్రమంగా వలసవచ్చిన వారు పాతుకు పోయారు. అల్లర్లలో వారే ప్రధాన పాత్ర పోషిస్తు న్నారని బిజెపి ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలపై పోరాటం చేస్తూనే ఉంది. మమత తీరును ఎండగడుతూ నే ఉంది. రోహింగ్యాలతో పాలు, అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. జరిగిన సంఘటనలకు బాధ్యత మీదంటే మీదే బాధ్యతంటూ ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. బెంగాల్‌లో ఎప్పుడు అల్లర్లు చెలరేగినా వాటిని కఠినంగా అణచివేయడంలో మమత బెనర్జీ ప్రభుత్వ విఫలం అవుతూనే ఉంది. ఇదంతా బిజెపి ప్లాన్ అంటూ తోసిపుచ్చడం, విమర్శలతో ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. ఇటీ–వల 26 వేల మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ప్రతిష్ఠ మంటగలవడంతో దానినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు వేసిన ఎత్తుగడలో భాగంగానే అల్లర్లను ప్రేరేపించారనని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకు నేందుకు ముఖ్యమంత్రి.. వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్రమే అల్లర్లకు బాధ్యత వహించాల నే రీతిలో మాట్లాడుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన చట్టం గురించి కేంద్రాన్నే అడగాలని, రాజకీయాలకోసం అల్లర్లకు దిగవద్దని ఆమె ఇచ్చిన పిలుపునకు నిరసనకారులు ఏమాత్రం స్పందించడం లేదు సరికదా మరింత పేట్రేగిపోయారు. అల్లర్లకు కేంద్ర బిందువైన ముర్షీదాబాద్ జిల్లాలో ముస్లిం జనాభాదే ఆధిపత్యం. ఈ జిల్లాలోని మూడు పార్లమెంటు సీట్లనూ తృణమూల్ గెలుచుకుంది. 22 అసెంబ్లీ స్థానాల్లో 20 సీట్లకు తృణమూల్ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీదే పైచేయి. అలాంట ప్పుడు, అల్లర్లు ఎలా చెలరేగాయన్న ప్రశ్నకు అధికార పార్టీనుంచి జవాబు లేకపోవడం గమనార్హం. గతంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడూ ముర్షీదాబాద్

భగ్గుమంది. ఇంతటి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంలో ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వమే జవాబు చెప్పాలి. వక్ఫ్ చట్టంలో లొసుగులున్నాయని ఎవరైనా భావిస్తే, వాటిని న్యాయస్థానాలలో

సవాల్ చేసే హక్కు ఉంది. అంతే తప్ప, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లకు దిగడం సమంజసం కాదు. అయితే ఇక్కడ మమతా బెనర్జీ అల్లర్లను అదుపు చేయకుండా ప్రేక్షక పాత్ర

వహించడంపై సర్వత్రా అనుమానాలు ఉన్నాయి. బాధ్యతా యుతమైన సిఎం పదవిలో ఉన్న దీదీ పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ఎలా చెబుతారనేది ప్రజలకు వివరణ ఇవ్వాలి. టిఎంసి ప్రభుత్వం అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకుని ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. మరో ఏడాదిలో శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కేవలం రాజకీయం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చేసే చర్యలను అడ్డుకోవాల్సిందే.

# ఈదురు గాలులకు ఎగిరిపోయిన పాఠశాల పైకప్పు..

## శిధిలావస్థలో పాఠశాల భవనం...నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలి... వైసిపి మండల కార్యదర్శి శంకర్ డిమాండ్..

**డుంబ్రిగూడ ఉదయం న్యూస్):**



శుక్రవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి మండలంలోని పోతంగి పంచాయితీ చంప పట్టి గ్రామలో ఉన్న పాఠశాల పైకప్పు ఎగిరిపోయిందని దీంతో పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని వైసీపీ మండల కార్యదర్శి ఎం. శంకర్రావు అన్నారు. శనివారం ఆ గ్రామంలో ఆయన సందర్శించి గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల భవనం పూర్తిగా శిధిలావస్థలో ఉందని ఏ సమయంలో ఏం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు పాఠశాలలో విద్యానభ్యాసిస్తున్నారని, ఈ విషయంపై అనేక మార్లు గ్రామస్తులు కూడా అధికారులకు నూతన పాఠశాల మంజూరు చేయాలని విన్నవించిన అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. శిధిలావస్థలో ఉన్న పాఠశాల భవనం శనివారం ఈదురుగాలులతో కురిసిన భారీ వర్షానికి పైకప్పు ఎగిరిపోవడంతో ప్రస్తుతం విద్యార్థులు ఎక్కడ విద్యనభ్యసించాలో అర్థం కాలేని పరిస్థితిలో ఉన్నారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చంప పట్టి గ్రామంలోనూతన పాఠశాల భవనం నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంట దిగుబడి రికార్డు స్థాయిలో జరిగిందని: రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉదాటించారు.

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్, ఇతర అధికారులతో కలిసి రభీ 2024-25 పంట సాగు, సన్న బియ్యం పంపిణీ మరియు తాగునీటి అంశాలపై జిల్లా కలెక్టర్ లు, అదనపు కలెక్టర్ మరియు ఇరిగేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశనం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నులు, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు అభినందిస్తూ, ఇదే విధంగా కొనసాగేలా క్షేత్రస్థాయిలో సమీక్షిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మౌళిక వసతుల కల్పన, దాన్యం కొనుగోలు, బోనస్ పంపిణి మొదలైనవి ఆలస్యం కాకుండా, ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటు కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రావడానికి ముందుగానే రైతులకు దాన్యంలో తాళు, తరుగు లేకుండా చూసుకోవడం, యం.ఎస్.పి, బోనస్ రెట్లపై అవగాహన కల్పించాలని, ధాన్యానికి సరిపడా గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలి పంట పూర్తిగా కోతకు వచ్చిన తరువాతే హార్వెస్టింగ్ జరిగేలా పర్యవేక్షించు కోవాలని సూచించారు. రాష్ట్రంలోని ఏ కొనుగోలు కేంద్రంలో కూడా చెల్లింపుల విషయంలో




సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. దొడ్డు, సన్న రకాల బియ్యాన్ని వేరువేరుగా తీసుకొని నమోదు కూడా వేరువేరుగా జరిగేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణలో ఉచితంగా సన్న బియ్యం పంపిణి అందించాలని సంకల్పించిందని, కాని సోషల్ మీడియాలో సన్న బియ్యం పంపిణిపై అసత్య ప్రచారం చేస్తున్నారని, అలాంటి తప్పుడు వార్తల ప్రచారం జరిగినట్లు గుర్తించినట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని, దాన్యం కొనుగోలులో ఇబ్బందులకు గురిచేస్తూ, కొనుగోలు అలస్యం చేసె వారిపై పిడి యాక్ట్ అమలు చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో జిల్లా అధికారులు పర్యటిస్తూ ధాన్యం కొనుగోలు, సన్న బియ్యం పంపిణీలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లాలో ఎక్కడ తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని, ఇరిగేషన్ అధికారులు ఎవైన సమస్యలను ఎదుర్కొన నట్లయితే వెంటనే దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. మిల్లర్లు దాన్యాన్ని దించుకోవడంలో ఇబ్బందులు కలగచేయకుండా చేసుకోవాలని, అవసరమైతే గోడౌన్ లను వినియోగించుకోవాలన్నారు.

అనంతరం పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, రాష్ట్రంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామపంచాయితిలు, మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి సాగు, త్రాగు నీటి సమస్యలు, దాన్యం కొనుగోలులో ఎటువంటి సమస్యలు లేకుండా సాఫీగా జరగడంతో పాటు మరింత ప్రగతిని సాధించాలని పిలుపునిచ్చారు.

పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం ముద్దగా అన్నం అవుతుందని, నూకల శాతం ఎక్కువగా ఉంటుందని సమస్యలు సృష్టిస్తున్నారని, కొత్తబియ్యం కాబట్టి సన్న బియ్యంతో అన్నం వండేటప్పుడు కొంత తక్కువ నీటిని, రెండు చుక్కల నూనె ను వాడితే అన్నం ముద్దగా కాకుండా ఉంటుంది సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని, కొనుగోలు ప్రక్రియ ముగిసే వరకు కేంద్రాలను మంత్రులు, పై అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పంటపూర్తిగా కోతకు వచ్చిన తరువాతే హార్వేస్టింగ్ జరిగేలా మండల వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎండ వేడిమిని తట్టుకునేలా అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలన్నారు.

# గత వైసీపీ ప్రభుత్వం చెత్తకు పన్ను వేస్తే.. కూటమి ప్రభుత్వం సంపదను సృష్టిస్తుంది..

**ఎమ్మిగనూరుఉదయం న్యూస్):**



నియోజకవర్గం పరిశుభ్రంగా ఉంచుకువాలి. స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారుబిఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ఎమ్మిగనూరు పట్టణంలో గత వైసీపీ ప్రభుత్వం చెత్తకు పన్ను వేస్తే.. కూటమి ప్రభుత్వం చెత్త నుంచి సంపదను సృష్టించి రాష్ట్రాన్ని ఆదాయం తీసుకోవస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం వరకు విద్యార్థులతో ఎమ్మెల్యే గారు ర్యాలీ చేపట్టారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు గారి పిలుపు మేరకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ వైపు ముందుకు పోతుందన్నారు. తడి, పొడి చెత్త కాకుండా మీ ఇంట్లో ఉండే ఎలక్ట్రానిక్ చెత్తను సేకరించి మళ్ళీ దాన్ని ఉపయోగించుకునేలా పునరుద్ధరణ చేసి కొత్త ఉత్పత్తిని తయారు చేసే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలు కూడా రోడ్డుపై చెత్తను వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందచేసి పరిశుభ్రతకు సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న భూమాకిషోర్ రెడ్డి

**ఉదయం న్యూస్ దొర్నిపాడు**

దొర్నిపాడుమండలంలోని డబ్ల్యూ గోవిందిన్నె గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ వైసిపి నాయకుడు రఫీ కుమారుని వివాహవేడుకల్లో ఆర్లగడ్డ వైసిపి నాయకుడు భూమా కిషోర్ రెడ్డి పాల్గొన్నారు, నవ దంపతులను ఆశీర్వదించి వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు భూమా చెంచిరెడ్డి, జాకీర్ భాష, మాజీ సర్పంచ్ కర్నాటి కృష్ణారెడ్డి,కరీముల్లా దస్తగిరి మోహన్ నాయుడు,నాగేశ్వరరావు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, అంబటి మహేశ్వర రెడ్డి, బత్తులరాజు తిమ్మయ్య పొలకట్టు వెంకట కులాయి తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నీటి లోతు తెలియకుండా ఈత గురించి అందులోకి దూకి

## విలువైన ప్రాణాలు పోగొట్టుకోవద్దు:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈత సరదా విషాదంగా మారకూడదు

తల్లిదండ్రులు వెంబడి ఉండి పిల్లలకు ఈత నేర్పించాలి

వేసవి సెలవులలో పిల్లలు ఏం చేస్తున్నారు, ఎటు వెళ్ళుచున్నారు ఒక కన్నేసి ఉంచాలి.

తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువులు,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలి.

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి చెరువులు ,కాలువల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదంగా మారకూడదు చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా స్నేహితులతో బయటకు జాగ్రత్త వహించాలని సూచించారు, ఎక్కడికి వెళుతున్నారు ఏం చేస్తున్నారు పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలను యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని కమిషనర్ సూచించారు.

# గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ ఆళ్లగడ్డలో ధర్నా..

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం పనులను వెంటనే చేపట్టి.. కె సీ కెనాల్ ఆయకట్టను పరిరక్షించాలని కోరుతూ గుండ్రేవుల సాధన, పరిరక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డ తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథ రామిరెడ్డి ఆధ్వర్యంలో సమితి సభ్యులు పెద్దఎత్తున ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ సాగునీటి సంఘం అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ %ూ%. అంటే అమరావతి.. %ూ%. అంటే పోలవరం అన్న తీరుగా టీడీపీ ప్రభుత్వ నేతలు వ్యవహరిస్తున్న తీరు వల్ల ఈరోజు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జలమే జీవం.. జలమే బలమని.. జలమే సర్వస్వమని ఈ నేతలకు ఎందుకు గుర్తుకు రావడం లేదంటూ ప్రశ్నించారు. కృష్ణా జలాలను వృధాగా సముద్రంలోకి వదులుతున్నారని దీనిని రిజర్వాయర్లకు మళ్లిస్తే వేలాది హెక్టార్ల భూములు సస్యశ్యామలం అవుతాయని ఆయన పేర్కొన్నారు.

గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల సాధన కోసం తాము చేస్తున్న పోరాటాలకు ప్రభుత్వం వెంటనే దిగి వచ్చి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. సిద్దేశ్వర అలుగు ప్రజా శంకుస్థాపన 9 వ వార్షికోత్సవం సందర్భంగా వచ్చే నెల 31న సంగమేశ్వరం వద్ద భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు రాయలసీమ సాగునీటి సంఘం అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. తమ పోరాటాలకు రైతులు ప్రజలు, విజ్ఞానులు అందరూ మద్దతు తెలిపి రిజర్వాయర్లను సాధించుకోవాలని లేనిపక్షంలో రాయలసీమను ఎడారి ప్రాంతంగా చూడవలసి వస్తుందని బొజ్జ దశదరామిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.ఎస్ శంకర్ రెడ్డి, ఆళ్లగడ్డ సాగునీటి సాధన సంఘం అధ్యక్షులు జాఫర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రంగేశ్వర్ రెడ్డి పలుచని మల్లికార్జునెడ్డి వైవి నరసింహారెడ్డి ఎం సి కొండారెడ్డి, తదితర రైతు సంఘ నాయకులు, సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్ఫేర్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలి

## ఎమ్మెల్యే శ్యాంబాబును కలిసిన వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పులిశేఖర్.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి,వెల్ఫేర్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పులిశేఖర్ శనివారం రోజున పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శామ్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో ఆయన మాట్లాడుతూ వెల్ఫేర్ అసిస్టెంట్లకు ప్రమోషన్ తో పాటుగా బేసిక్ పే ను ఇవ్వాలని ఆయన తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ల సమస్యలను కూడా పరిష్కరించాలని ఆయన ఎమ్మెల్యేకు తెలియజేశారు. దీనిపై పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాంబాబు సానుకూలంగా స్పందించి వెల్ఫేర్ అసిస్టెంట్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేసినట్లు కర్నూలు జిల్లా వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పులి శేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రజల అవసరాలు పెరుగుతున్న కొద్దీ

## వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది.

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కాలం చెల్లిన వాహనాలను తుక్కు చేయండి కొత్త వాహనాల కొనుగోలులో రాయితీ. కాలం చెల్లిన వాహనాలే ప్రధాన కారణం అధికారిక లెక్కల ప్రకారం గ్రేటర్లో జనవరి నాటికి మొత్తం 84లక్షల వాహనాలు ఉన్నాయి. వాటిలో కాలం చెల్లినవి 24.40 లక్షలు వీటిని తుక్కు చేసే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఇటీవల జీడిమెట్ల సమీపంలోని పాశమైలారంలో ఓ ప్లాంటుకు అనుమతి కూడా ఇచ్చింది. వ్యక్తిగత అవసరాలకు తీసుకున్న వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకున్న తేదీ నుంచి 15 ఏళ్లు, వాణిజ్య కోసం వినియోగించేవి ఎనిమిదేళ్లు దాటితే కాలం చెల్లినవిగా పరిగణిస్తారు. వీటిపై హరిత పన్ను వసూలు చేస్తారు. అయితే తుక్కుగా మార్చుకుని అదే విభాగానికి చెందిన వాహనాన్ని కొనుగోలు చేస్తే జీవితకాల పన్నులో కొంత మొత్తం రాయితీగా పొందొచ్చు. రవాణా ఇన్స్పెక్టర్లు పరిశీలించి వాహనం పనికిరాదని తేల్చితే తుక్కుకు పంపాలి. రవాణా శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేయాలి. ఒరిజినల్ ఆర్సీని జత పర్చాలి ప్రక్రియ పూర్తయ్యాక రిజిస్ట్రేషన్ రద్దు చేసినట్లు వాహనదారుకు ధ్రువపత్రం ఇస్తారు.

# టిడిపి అధికార ప్రతినిధి మందా డేవిడ్ రాజు ఆధ్వర్యంలో

**పిడుగురాళ్లలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 19**



: పిడుగురాళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పాత మాదిగ పల్లె 17, 18 వార్డులలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశానుసారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం పిడుగురాళ్ల పట్టణ టిడిపి అధికార ప్రతినిధి మందా డేవిడ్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ భాగంగా గృహాల్లో ఉన్నటువంటి పనికిరాని ఎలక్ట్రికల్ పరికరాలను సేకరించే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ మరియు ఈ కార్యక్రమానికి సంబంధించిన వారి సిబ్బంది, పదోవ సచివాలయ సిబ్బంది, పిడుగురాళ్ల పట్టణ టిడిపి పార్టీ అధికార ప్రతినిధి మంద డేవిడ్ రాజు, చల్లగుండ్ల రూబేను,17 18 వార్డుల ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విధులకు హాజరుకాని ఉద్యోగులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా...!

తుగ్గలి: ఉదయం న్యూస్: మండలం పరిధిలోని శభాష్ పురం గ్రామ సచివాలయం నందు విధులకు హాజరుకాకుండా దుమ్మా కొట్టిన ఉద్యోగులపై చర్యలు తీసుకునే విధంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని ఎంపీపీ ఆర్ రామాంజనమ్మ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం శభాష్ పురం సచివాలయాన్ని ఎంపీపీ ఆర్.రామాంజనేయమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో పలువురు సచివాలయ ఉద్యోగులు వీఆర్వో లక్ష్మి,డిజిటల్ అసిస్టెంట్ శివ నాయక్,వెల్ఫేర్ అసిస్టెంట్ రాజ్ పవన్ కుమార్,మహిళా పోలీస్ వర్షిని లు ఎలాంటి సెలవు పెట్టకుండా విధులకు దుమ్మా కొట్టడంతో వారిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించవలసిన అధికారులు విధులకు హాజరు కాకపోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఈ విషయంపై మండల స్థాయి అధికారులకు తెలియజేసినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోవడంలేదని, అందువల్ల ఈ విషయంపై స్వయంగా జిల్లా కలెక్టర్లను కలిసి వారిపై చర్యలు తీసుకునే విధంగా ఫిర్యాదు చేస్తానని ఎంపీపీ ఆర్.రామాంజనమ్మ తెలిపారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున గ్రామసభ జరపకుండా సచివాలయనాకి తాళాలు కూడా వేసినట్లు ఎంపీపీ ఆర్. రామాంజనమ్మ తెలిపారు. ఈ విషయాలన్నీ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీపీ రామాంజనమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరేష్,సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఈ ప్రాంత నాయకులకు,.. రెవెన్యూ అధికారులకు అక్షయపాత్రగా మారిన సిక్స్ లైన్ రోడ్డు..

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గంలో చెరువులు, వాగులు, వంకలు ఒకటేమిటి అన్ని ప్రభుత్వ భూములలో యదేచ్చగా మట్టి తవ్వకాలు... చోద్యం చూస్తున్న రెవెన్యూ... ఇరిగేషన్ అధికారులు....ఇరిగేషన్ అధికారులు మూడు అడుగుల లోపు మట్టితోలుకోమని పర్మిషన్ ఇస్తేసబ్బు కాంట్రాక్టర్లు మాత్రం దాదాపు 20 అడుగుల పైన మట్టిని తవ్వి సిక్స్ లైన్ రోడ్డుకు తరలిస్తున్నారు.. డీకేటి భూములలో 20 అడుగుల పైన మట్టిని మిషన్లతో తొవ్వి తరలిస్తున్నారు....డికే టి పొలం మంజూరు చేసేటప్పుడే పొలంలో దారి ఫోను మూడు అడుగుల కింది భాగాన ఎలాంటి తవ్వకాలు కానీ.... ఏమీ చేయకూడదని నిబంధనలు ఉన్నాయి.. ఆ పొలాన్ని సాగు చేసుకుని పంటలు పండించుకొని ఆ కుటుంబ%శీ% జీవనాధారం కోసం ఉపయోగించుకోవాలి..... కానీ ప్రస్తుతం పోరుమామిళ్ల, బి కోడూరు మండలాల పరిధిలో సిక్స్ లైన్ వెంబడి పొలాలలో యదేచ్చగా మట్టిని తరలిస్తున్నారు.... పొలం యజమానులు మాత్రం లక్ష నుంచి రెండు లక్షల వరకు ఎకరాన్ని అమ్ముకొని సబ్ కాంట్రాక్టర్లకు అప్పగించడంతో వారు మాత్రం ఇరిగేషన్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు లక్షలాది రూపాయలు చెల్లించి మట్టిని తోలుకునేందుకు పర్మిషన్ తెచ్చుకొని ఇష్టానుసారంగా 2 0 అడుగుల పైన మట్టిని తరలిస్తూ.....మీటర్కు ఒక రేటు, రెండు మీటర్లకు ఒక రేటు, మూడు మీటర్లకు ఒక రేటు, నాలుగు మీటర్లకు ఒక రేటు. ఐదు మీటర్లకు ఒక రేటు. ఆపైన ఎన్ని అడుగులుతొవ్వుతున్న ఒక రేటు వంతున మెయిన్ కాంట్రాక్టర్ వద్ద నుంచి సబ్ కాంట్రాక్టర్లు లబ్ధి పొందుతున్నట్టు తెలుస్తోంది. కానీ రైతుల నోట్లో మాత్రం మట్టి కొడుతున్నారు.. కేవలం ఒక్క మీటరు వరకే రైతుల చేతుల్లో ఎంతో కొంత చేతిలో పెట్టి వీళ్లు మాత్రం ఐదు మీటర్ల వంతున మెగా కంపెనీ నుంచి లబ్ధి పొందుతున్నట్లు తెలిసింది .అంటే దీంట్లో దళారులు సబ్ కాంట్రాక్టర్లు లబ్ధి పొందుతున్నారు తప్ప రైతులకు మాత్రం బూడిదే మిగులు తోంది. నీటిపారుదల శాఖ అధికారులు కేవలం మూడు అడుగుల లోతు తవ్వకోమని చెరువులలో పొలాలలో వాగులు వంకలలో పర్మిషన్ ఇస్తే... దాన్ని ఆసరాగా చేసుకుని మాకు పర్మిషన్ ఉంది. ఎవరూ ఏమీ చేయలేరు. అనే ఉద్దేశంతో సబ్ కాంట్రాక్టర్లు 20 అడుగుల పైన మట్టిని తవ్వి రోడ్డుకు తరలిస్తున్నారు.... మర్రిమాను బంక లో ఎలాంటి పర్మిషన్ లేకుండా దాదాపు 20 అడుగుల లోతు తొవ్వి ఆ సబ్ కాంట్రాక్టర్ మట్టిని తరలించారు. ఈ వంక కోడిపుంజుల వాగు వద్ద నుంచి రాజుపాలెం చెరువులోనికి వర్షపు నీరు వెళ్లేందుకు ఉపయోగపడేది... కానీ సబ్ కాంట్రాక్టర్ ఆ వంకలో భారీ మెషిన్లతో అతని ఇష్టమొచ్చినట్టు 20 అడుగుల పైన తవ్వి మట్టిని రోడ్డుకు తరలించారు... అలాగే మున్నెల్లి చెరువులో తు వ్వ పల్లి గ్రామానికి పడమటి వైపున ఎర్ర గ్రావెల్ మట్టిని మూడు అడుగుల లోతు తోవ్వ కొనేందుకు అధికారులు పర్మిషన్ ఇస్తే కాంట్రాక్టర్ సురేష్ నాయుడు ఆయన ఇష్టానుసారంగా 22 అడుగుల లోతు తొవ్వి యదేచ్చగా మట్టిని తరలిస్తున్న అడిగే నాథుడే లేడు.... అక్కడ మట్టిని తరలిస్తూ ఉండడంతో గ్రామానికి చెందిన కొందరు నాయకులు కాంట్రాక్టర్ వద్దకు వెళ్లి వారి స్థాయిని బట్టి డబ్బులు వసూలు చేసుకున్నట్లు ఆ గ్రామానికి చెందిన ఓ నాయకుడు తెలిపాడు.. రామస్వామి గుడికని ఒక నాయకుడు అయిదు లక్షలు తెచ్చుకుంటే.. మరో నాయకుడు లక్ష ఇంకో నాయకుడు 2 లక్షలు వైసిపి కి చెందిన మరో నాయకుడు 2 లక్షలు తెచ్చు కున్నట్లు తెలిసింది.... గ్రామస్తులే డబ్బులు తీసుకొని చూసి చూడనట్లు ఉండడంతో ఆ కాంట్రాక్టర్ చెరు వులోని మట్టిని ఇష్టారాజ్యంగా తరలిస్తున్నట్లు తెలుస్తోంది.... అలాగే మెగా కంపెనీ మేనేజర్ పై కూడా బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.. పేదల భూములను ఎకరా ఒక చోట లక్ష, మరోచోట రెండు లక్షలు, మరోచోట మూడురక్షలు, మరో చోట నాలుగు లక్షల వంతన కొనుగోలు చేసి మట్టిని తరలిస్తున్నట్లు తెలిసింది.... పేదల. భూములకు ఎక్కడ అధిక రేటు పెట్టి కొనుగోలు చేసి ఉంటారో ?అదే రేటును అందరికీ చెల్లించాలని... లేనిపక్షంలో సిక్స్ లైన్రో రోడ్డును అడ్డుకుంటామని రైతులు వాపోతున్నారు... ప్రభుత్వం తమకు ఇచ్చిన పొలాలలో నీళ్లు లేక ఏదో మట్టికి అమ్ముకున్న పది రూపాయలు వస్తుంది భూమి చదును అవుతుంది అనే ఉద్దేశంతో ఇస్తే రోడ్డు అధికారులు మాత్రం సక్రమమైన రేటు అందరికీ ఇవ్వటం లేదని రైతులు వాపోతున్నారు.... ఎకరా నాలుగు లక్షల రూపాయలతో తమకు చెల్లిస్తేనే రోడ్డు పనులు జరుగుతాయని లేని పక్షంలో తా ము అంతా ఆందోళనలకు దిగుతామని వారు హెచ్చరి స్తున్నారు... సబ్ కాంట్రాక్టర్ల లబ్ధి కోసం రైతులను బలి పశువులను చేస్తున్నారని ఒకరికి తెలియకుండా మరొక రైతుకు ఒక్కోరేటు నిర్ణయించి వారి పబ్బం గడుపుకుంటున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.. ఏది ఏమైనా ఎకరాకు నాలుగు లక్షల రూపాయలతో తమకు అప్పగిస్తేనే లే ని లేనిపక్షంలో సిక్స్ లైన్ రోడ్డు పనులు ఆపు చేస్తామని వారు అంటున్నారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులు తక్షణం స్పందించి తమకు న్యాయం చేస్తారని వారు కోరారు




# భూ భారతితో రైతు భూములకు పూర్తి భరోసా:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం భూమి హక్కుల రికార్డు చట్టం–2025 పై శనివారం హుజురాబాద్ లోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించునుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.

ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పిలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు.

గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతాయని తెలిపారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచాలని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్ లో దరఖాస్తు చేయాలో అర్థం కాకుండా ఉండేదని అన్నారు. భూభారతిలో 4 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని తెలిపారు.

ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు.

భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.

హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, తహసీల్దార్ కనకయ్య, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## వనిపెంట ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో ఇంటి దొంగల గుట్టురట్టు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ కు సమీపంలోని మైదుకూరు నియోజకవర్గం వనిపెంట అటవీ శాఖ కార్యాలయంలో ఎర్రచందనం మాయం కేసులో 15 మందిపై అభియోగాలు నమోదు 2021 జనవరి 29న వనిపెంట ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఏసీబీ అధికారుల తనిఖీలు 49 టన్నుల ఎర్రచందనం మాయమైనట్టు గుర్తించిన అధికారులు అప్పటినుంచి సాగిన విచారణ తాజాగా 15 మందిపై అభియోగాలు నమోదు చేసిన ఏసీబీ అప్పటి డివిజనల్ డిఎఫ్ఓ నాగార్జున రెడ్డి తో పాటు 9 మంది బీట్ ఆఫీసర్లు, 4 సెక్షన్ ఆఫీసర్లు, ఒక రేంజ్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్ పై అభియోగాలు.



# ఘనంగా వనమా శివ జన్మదిన వేడుకలు

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఏప్రిల్ 19**

నరసరావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు వనమా సాంబశివరావు (శివ) జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సాంబశివరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట మాజీ కౌన్సిలర్ కొర్నిపాటి సంజీవరావు, హెచ్ టీవీ న్యూస్ సీఈవో మెట్రో శ్యామ్, పల్నాడు న్యూస్ రిపోర్టర్ షేక్ కరీముల్లా, ఎన్ పి ఎన్ న్యూస్ పల్నాడు డిస్ట్రిక్ట్ బ్యూరో బత్తుల వెంకటేష్, కోనంకి సాంబశివరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా హెచ్ టివి న్యూస్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొని జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

# మేడే ను జయప్రదం చేయండి.

**139 వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే జయప్రదం కోసం విస్తృత ఏర్పాట్లు..**

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఏప్రిల్ 19**



ప్రపంచ కార్మికుల దినోత్సవం 139వ మే డే ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు ఎమ్.కృష్ణమూర్తి, ఆటో యూనియన్ జిల్లా నాయకులు ఎస్.బడేసాహెబ్ లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టర్నింగ్ నందు గల ఏఐటీయూసీ కార్యాలయంలో హమాలీ సంఘం అధ్యక్షుడు బి.గంగన్న అధ్యక్షతన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు ఎం. కృష్ణమూర్తి,ఆటో యూనియన్ జిల్లా నాయకులు బడే సాహెబ్ హాజరై మాట్లాడుతూ.... ప్రపంచ కార్మికుల దినోత్సవం 139వ మే డే ను ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు, కర్షకులు అందరూ పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో జరుపుకోవాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు.విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ ఆపాలని, ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు, రైల్వే, బిఎస్ఎన్ఎల్ , విమానాశ్రయాలు, పోర్టులు, ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పుడాన్ని మానుకోవాలని పేర్కొన్నారు. సంఘటిత, అసంఘటిత రంగ, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని,ఆశ, అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆటో,హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మేడే ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్,నరేష్, గోపాల్,లష్మణస్వామి, రామస్వామి,మల్లి, పాల్గొన్నారు.

# రాంపల్లి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ పై స్పెషల్ డ్రైవ్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండలం పరిధిలోని గల రాంపల్లి గ్రామం నందు శనివారం రోజున అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈ వ్యర్థాల నిర్వహణ గురించి సచివాలయ అధికారులు విద్యార్థుల కొరకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల యందు సచివాలయ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ పై విద్యార్థులకు ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు ఈ వ్యర్థాల వినియోగం మరియు బహిరంగ ప్రదేశాలలో పడివేయడం ద్వారా జరిగే కాలుష్యం మరియు కాలుష్యం వలన జరిగే ఆరోగ్య సమస్యల గురించి వారు విద్యార్థులకు వివరించారు. అనంతరం గ్రామంలోని ప్రజలకు అవగాహన కొరకు విద్యార్థులతో పాటు అవగాహన ర్యాలీలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ మనింద్ర,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, వీఆర్వో రాజేశ్వరి,ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుమన్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షం -వరి పంట వేసిన రైతులను నెట్టేట ముంచిన అకాల వర్షం,

**కౌతాళం ఉదయం న్యూస్::**

మేళిగనూరు - నదిచాగిలో భారీ వర్షానికి తడిచి ముద్దైన ఆరబెట్టిన వరి , అకాల వర్షానికి తోడైన భారీ గాలికి నేలకొరిగిన వరి పంట , నేలకొరిగిన వరి పంట కోతకు రైతుల పై అదనపు భారం, ఇప్పటికే కనీస మద్దతు ధర లేక - కొనుగోలుదారులు రాక ఆందోళనలో రైతులు,



అకాల వర్షానికి దెబ్బతిన్న పంటల రైతన్నలకు అధికారులు,నాయకులు అండగా ఉంటామని భరోసా ఇచ్చే కార్యక్రమం చేపట్టి వెంటనే ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వం తరుపున వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటను కనీస మద్దతు ధరలకు కొనుగోలు చేయాలి మనవి చేస్తున్నాము అలాగే తడిసిన ప్రతి ధాన్యాన్ని కోనుగోలు చేసి రైతన్నలను ఆదుకోవాలని అందుకు కావాల్సిన చర్యలను వెంటనే చేపట్టేలా సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వాలని రైతుల తరుపున మండల వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి లింగన్నగౌడ కోరారు.అలాగే అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించి అన్ని విధాల ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరారు.

# అకాల వర్షం అపార నష్టం

**కౌతాళం ఉదయం న్యూస్ :**



:మండలం పరిధిలో మే లి గ నూరు ,నది చాగి, కుంభలూరు గ్రామాల్లో అకాల వర్షం వల్ల వరి కోసి కళ్ళల్లో ఉన్న ధాన్యము తడిసి ముద్దయిపోయినదని, పొలాల్లో వరి గాలికి నేలపాలైనదని, వరి ధాన్యాన్ని రైతు సంఘం గా పరిశీలించి న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య , రైతు సంఘం మండల కార్యదర్శి బి ఈరన్న తదితరులు వరి ధాన్యాన్ని పరిశీలించినారు.

ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం రైతులకు పత్తి, మిరప వల్ల రైతులు పూర్తిగా నష్టపోయినారు .ఈ సంవత్సరం వరి మంచి పంట పండి చేతికొచ్చిన టైం లో అకాల వర్షాల వల్ల రైతులు పూర్తిగా నష్టపోయినారు. వరి ధాన్యానికి ప్రస్తుతం వ్యాపారస్తులు ఎవరు కూడా కొనడానికి ముందుకు రావడం లేదు. తడిసిన ధాన్యము అయితే రేట్ పూర్తిగా దెబ్బతింటుందని ఆయన అన్నారు .అందుకు ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం గా డిమాండ్ చేస్తున్నాం.ఈ అకాల వర్షాల వల్ల ఈ రెండు గ్రామాల్లో చాలా బీభత్సం సృష్టించినది .ఇండ్ల ముందు చేసుకున్న రేకుల షెడ్లు పూర్తిగా ఎగిరిపోయినాయి. కొన్ని పాత ఇండ్లు దెబ్బతిన్నాయి. తడిసి ముద్దయిన వరి రైతులను ఆదుకుంటూ, ఇండ్లు ముందు రేకుల షెడ్లు ఎగిరిపోయిన కుటుంబాలను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం గా డిమాండ్ చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు హనుమంతు,ఈరన్న, ముక్కన్నా, వలి ,వెంకటేష్ ఈరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కృషితో ఖిల్లా ఘనపూర్ రోడ్లకు మహర్దశ.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఖిల్లా ఘనపూర్ మండలంలో రోడ్లకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కృషితో వనపర్తి నుండి ఘనపూర్ మీదుగా మొల్గర వరకు అన్ని గ్రామాలకు బి.టి.రోడ్లు మొత్తం 12బ్రిడ్జిలు కలిపి రోడ్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ది అని మండల నాయకులు కృష్ణా నాయక్, లక్ష్మారెడ్డి,రాళ్ళ.కృష్ణయ్య అన్నారు.

జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,పెండెం.కురుమూర్తి యాదవ్,విజయ కుమార్,నందిమల్ల.అశోక్ లతో కలసి ఘనపూర్ దగ్గర నిర్మాణం అయిన బ్రిడ్జి బి.టి.రోడ్ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలములో ఒకనాడు రవాణా వ్యవస్థ లేక ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని ,వర్షాలు పడినప్పుడు వాగులను ప్రజలను దాటనీయకుండా ఉండడంతో కొంతమంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది అని అన్నారు. అటువంటి పరిస్థితి నుండి గ్రామ గ్రామానికి బి.టి.రోడ్లు వేయించిన ఘనత గౌరవ నిరంజన్ రెడ్డి ది అని వారికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో ప్రమాదం...

## వ్యర్థాలపై అవగాహన ర్యాలీ...

**కుంబ్రిగుడ ఉదయం న్యూస్**

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పిల్లలకు, గర్భిణులకు ప్రమాదమని స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ మండల కేంద్రంలోని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయాలు, గృహాలు లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించాలని, లేనిపక్షంలో గర్భిణీలకు , చిన్నారులకు ఎంతో ప్రమాదకరం అని, మండల కేంద్రంలోని అరకు పాడేరు ప్రధాన రహదారిలో మూడు రోడ్ల కూడలి వద్ద భారీ ర్యాలీ చేపట్టి ప్రజలకు ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయిపూర్ లో జరిగే జాతీయ ఆదివాసీ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ ప్రతినిధులు హాజరు.

ఆంధ్రప్రదేశ్, ఉదయం న్యూస్, ( పాడేరు )




జిల్లా ఇంచార్జ్ : ఏప్రిల్ 20 వ తారీఖున ఛత్తీస్ ఘడ్ రాజధాని రాయపూర్ లో జరిగే జాతీయ ఆదివాసీ సదస్సుకు ఆంధ్ర ప్రదేశ్ నుండి ఆదివాసీ ప్రతినిధులు హాజరయ్యేందుకు శనివారం బయలదేరారు. ఆంధ్రప్రదేశ్ లో 5 వ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసీల హక్కులు, చట్టాల మీద జరుగుతున్న దాడులను సదస్సులో ప్రస్తావిస్తామని,ఈ మధ్య కాలంలో సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి అయ్యన్న పాత్రుడు 1/70 భూబదాలయింపు నిషేధ చట్టం సవరణ చేయాలన్న వాఖ్యాలు,రంపచోడవరం ఆదివాసీ ఎమ్మెల్యే మిరియాల శిరీష భూబదాలయింపు నిషేధ చట్టానికి వ్యతిరేకంగా గిరిజనేతరులకు ఇల్లు ఇవ్వాలని అసెంబ్లీలో మాట్లాడిన విషయంతో పాటు, రెండు తెలుగు రాష్ట్రాలైనా ఆంధ్రప్రదేశ్,తెలంగాణలలో వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలపాలని ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన తీర్మానాలను కేంద్రప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అమోదించవద్దని, కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావాలని,ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలతో పాటు మిగతా రాష్ట్రాల్లో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం తీసుకురావాలని, సదస్సులో ప్రస్తావిస్తామని అన్నారు. ఈ సదస్సుకు భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొట్టడం రాజబాబు,అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖి శేషాద్రి,అఖిల భారత ఆదివాసీ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కొర్ర మల్లేశ్వర్రావు,ఆర్ సి టివి ప్రతినిధి మఠం కేశవరావు పడాల్ హాజరు కానున్నారు.

# 1/ 70 చట్టం అమలకు గ్రామస్థాయి సదస్సులు నిర్వహించి గిరిజనులకు అవగాహన కల్పించాలి.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలు అమలు చేయాలంటూ స్థానిక ఎమ్మార్వోలకు గిరిజనులు వినతి పత్రాలు.



ఆంధ్రప్రదేశ్, ఉదయం న్యూస్, ( కొయ్యూరు )

జిల్లా ఇంచార్జ్ : అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా 1/70 చట్టంపై పాడేరు,రంపచోడవరం, చింతూరు డివిజన్లలో గల అన్ని మండలాలలో గ్రామస్థాయిలో తహశీల్దార్ ఆధ్వర్యంలో 1/70 చట్టంపై స్థానిక గిరిజన ప్రజలకు అవగాహన కల్పించుట, గ్రామసభలు నిర్వహించుట, కొరకు జిల్లా కలెక్టర్ ఏప్రిల్ 4 2025 న మౌఖిక ఆదేశములు జారీ చేయడమైనది. 5వ షెడ్యూల్ ఏరియాలో ప్లాట్లు అమ్మకాలు గానీ, బినామీ పేర్లతో అక్రమ నిర్మాణాలు గానీ చెల్లవు.గిరిజన, గిరిజనేతరుల మధ్యగాని, గిరిజనేతరు, గిరిజనేతరుల మధ్యగాని భూబదలాయింపు చెల్లదు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరులు ఆస్తి కూడగట్టుకునే అవకాశం లేదు. కోర్టు తీర్పు అమలువలన జరిగే భూక్రయ విక్రయాలు బినామీ పేర్లతో జరిగే ఎటువంటి భూ బదలాయింపులు చెల్లవు. 1/70 చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా

అమలుపరచుటకు ప్రభుత్వం నిర్దేశించిన, సూచనలు తూచా తప్పకుండా జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు మండల స్థాయిలో అమలు పరచలేదంటూ వివిధ మండలాల తహశీల్దారులకు ఆదివాసీలు వినతి పత్రాలు ఇస్తున్న పట్టించించుకోవడం లేదని, కొయ్యూరు గిరిజన భవన్ లో జరిగిన సమావేశం లో ఆదివాసి జెఏసి జిల్లా కమిటీ సభ్యులు ఎస్.అశోక్ లాల్, పాడి లోవరాజు, నర్సి కృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సి పాపారావు,ఉల్లి సూరిబాబు, కొర్రు బంగారయ్య, కొర్రు బాబూరావు కాకర చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# వారిపై కూడా చర్యలు తీసుకుంటారా:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఐఏఎస్ స్మితా సబర్వాల్ విచారణకు హాజరైయ్యారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి సంబంధించిన ఏఐ ఫోటోను తన ఎక్స్ ఖాతాలో రీపోస్ట్ చేయడంతో పోలీసులు ఆమెకు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆమె విచారణకు హాజరై పోలీసులకు స్టేట్మెంట్ ఇచ్చారు. 2వేల మంది అదే పోస్టును షేర్ చేశారని, వారందరిపై కూడా చర్యలు తీసుకుంటారా? అని స్మితా సబర్వాల్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అలా జరగకపోతే టార్గెట్ చేసినట్లువుతుందని, సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించినట్లవుతుందని స్మితా సబర్వాల్ పేర్కొన్నారు. కాగా, కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి పెద్ద ఎత్తున వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే. 400 ఎకరాల భూముల్లో చెట్లు తొలగించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నించగా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థులు అడ్డుకోవడంతో ఉద్రక్తతలు చోటుచేసుకున్నాయి. దీనిపై సోషల్ మీడియా వేదికగా దీనిపై పెద్దఎత్తున చర్చ నడుస్తోంది.చెట్లు తొలగింపునకు సంబంధించిన కొన్ని ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీని పై తెలంగాణ సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొంతమంది ఉద్దేశ పూర్వకంగానే ఏఐ ఫొటోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడింది. ఈ మేరకు అలాంటి వారిపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే ఐఏఎస్ స్మితా సబర్వాల్ ఫేక్ ఫొటోలు రీపోస్టు చేశారంటూ పోలీసులు ఆమెకు నోటీసులు అందించారు.

# ఆదివాసి ప్రాంతంలో కాఫీ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించండి. గిరిజన సంఘం డిమాండ్...!

ఆంధ్రప్రదేశ్, ఉదయం న్యూస్, ( అరకు) జిల్లా ఇంచార్జ్ :




ప్రపంచ ప్రాఖ్యాతిగాంచిన ఆర్గానిక్ కాఫీ ఉత్పత్తి చేస్తున్న ఆదివాసి ప్రాంతం పాడేరు ఐ టి డి ఏ పరిధిలో కాఫీ పరిశ్రమ ఏర్పాటు చేసి, ఆదివాసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేశారు.

అరకు లోయ ఆదివాసి గిరిజన సంఘం భవనంలో మీడియా సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, మండల అధ్యక్షులు జి.చిన్న బాబు, మండల ఉపాధ్యక్షులు కిల్లో జగన్నాథం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనకాపల్లి జిల్లాలో కాఫీ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని, ప్రకటించడం ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేయడమేనని, పాడేరు ఐటిడిఏ 11 మండలాల పరిధిలో ప్రపంచ ప్రాఖ్యాతిగాంచిన ఆర్గానిక్ కాఫీ ఆదివాసి రైతులు పండిస్తున్నారని, సుమారు లక్షల 30 వేల మంది రైతులు 2 లక్షల ఎకరాల్లో 15 వేల మెట్రిక్ టన్నుల కాఫీ ఉత్పత్తి చేస్తున్నారని ఆదివాసి ప్రాంతంలో కాఫీ పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా మైదాన ప్రాంతంలో కాఫీ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని, ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వం ఎవరు ప్రయోజనం కోసమని, ఆదివాసి ప్రాంతంలో ఐటీడీఏ ద్వారా కాఫీ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆదివాసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆదివాసి ప్రాంతంలో పండిస్తున్న కాఫీ పంటను మైదాన ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆదివాసులకు అన్యాయం చేస్తే సహించేది లేదని ప్రభుత్వానికి హెచ్చరించారు. 2018 నుండి నేటి వరకు ఆర్గానిక్ కాఫీ పండిస్తున్న రైతులకు సుమారు 60 కోట్ల బకాయి తక్షణమే చెల్లించాలని, కాఫీ తోటల అభివృద్ధి కోసం ప్రోత్సాక నిధులు విడుదల చేయాలని, కాఫీ తోటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కాఫీ

తోటలో ప్రమాదాన్ని గురవుతున్న రైతులకు భీమా పథకం వర్తింపజేయాలని మీడియా ముఖంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు కిల్లో దొబులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో డీహైడ్రేషన్ లేదా వేడి వల్ల తలెత్తే ప్రతీ ఇబ్బందికి కొబ్బరి నీళ్లను ఒక పరిష్కారంగా చూస్తుంటారు..

ఉదయం న్యూస్



ఒంట్లో వేడి తగ్గుతుందని, దాహం తీరుతుందని, నీరసం తగ్గుతుందని అందరూ కొబ్బరి నీళ్లను తాగుతుంటారు.. అంతేకాదు, కొబ్బరి నీళ్లు తాగితే హ్యాంగోవర్ తగ్గుతుందని, కిడ్నీల్లో రాళ్లు కరిగిపోతాయని, డయాబెటిస్ ఉన్నవాళ్లకు రక్తంలో చక్కెర స్థాయిల్ని తగ్గిస్తుందని కూడా అంటుంటారు. మరి ఇందులో నిజమెంత? అధ్యయనాలు ఏం చెబుతున్నాయి ?వీటితో పాటు కొబ్బరి నీళ్లను తాగడం వల్ల కలిగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం..కొబ్బరి నీళ్లలో ఏమేం ఉంటాయి ?ఆకుపచ్చగా ఉండే లేత కొబ్బరి కాయలో ఎక్కువ నీళ్లు ఉంటాయి. పండించే నేలను బట్టి, రకాన్ని బట్టి కొబ్బరి కాయల్లోని నీళ్ల రుచిలో కాస్త మార్పులు ఉంటాయి.. ఒక 100 మి.లీ. కొబ్బరి నీటిలో 18 కేలరీలు, 0.2 గ్రాముల ప్రోటీన్, 0 ఫ్యాట్, 4.5 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 4.1 గ్రాముల చక్కెర, 165 మి. గ్రాముల పొటాషియం ఉంటుందని అసోసియేషన్ ఫర్ న్యూట్రిషన్‌కు చెందిన పోషకాహార నిపుణులు చెపుతున్నారు..అలాగే ఎలక్ట్రోలైట్లు, ఫైబర్, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉండే కొబ్బరి నీరు ఒక అద్భుతమైన పానీయమని సెలెబ్రిటీ న్యూట్రిషనిస్ట్ పూజ మఖీజా చెప్పినట్లు వోగ్ వెబ్‌సైట్ పేర్కొంది..బిలి ఫ్రీ రాడికల్స్ నుంచి శరీరంలోని కణాలను రక్షించే యాంటీ ఆక్సిడెంట్లు కొబ్బరి నీళ్లలో అనేకం ఉన్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి..

ఖనిజాల గని..

కొబ్బరి నీళ్లలో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, సోడియం వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయని ఎన్ఐహెచ్ పేర్కొంది..శరీరం ప్రోటీన్లను తయారు చేసుకోవడంలో సహాయపడే ఎల్-అర్జినిన్ అనే అమైనో యాసిడ్, లేత కొబ్బరి నీళ్లలో ఉంటుందని ఫార్మాస్యూటికల్ రీసర్చ్ ఇంటర్నేషనల్ జర్నల్ పేర్కొంది. ఫ్రీ రాడికల్స్ ఏర్పడకుండా నిరోధించడంలో ఈ అమైనో యాసిడ్ సహాయపడుతుంది..రక్తపోటును తగ్గించడానికి, శారీరక కారణాలతో ఏర్పడే అంగస్తంభన సమస్యకు చికిత్సగా ఎల్-అర్జినిన్ ఉపయోగపడుతుందని మయో క్లినిక్ వెబ్‌సైట్ పేర్కొంది.. జంతువులపై చేసిన పరిశోధన ప్రకారం, కొబ్బరి నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలున్న రెండు సమ్మేళనాలు ఉన్నట్లు గుర్తించారు. కొబ్బరి నీటిలోని యాంటీ ఆక్సిడెంట్ల వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుందని రిపోర్టులు సూచిస్తున్నాయి...ఈ నీళ్లలోని మెగ్నీషియం మరిన్ని ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్న వారికి రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండేలా మెగ్నీషియం సహాయపడుతుంది. అయితే, అవకాడో, అరటిపండ్లలో కూడా మెగ్నీషియం సమృద్ధిగా ఉంటుంది..కిడ్నీలో రాళ్లకు ఔషధం..కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా ఉండాలంటే శరీరానికి సరిపడినంత ద్రవాహారాన్ని అందించాలి.కాల్షియం, ఆక్సలేట్ వంటి సమ్మేళనాలు కలిసిపోయి గట్టిగా స్ఫటికంలా, రాళ్లలా ఏర్పడినప్పుడు మూత్రపిండాల్లో రాళ్లు వచ్చాయని అంటుంటారు..అయితే, కొబ్బరి నీళ్లు తాగడం వల్ల కిడ్నీల్లో ఏర్పడిన రాళ్ల సంఖ్య తగ్గిపోవడమే కాకుండా అవి కిడ్నీలకు, మూత్రనాళాలకు అంటుకోకుండా నివారిస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి..గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని హెల్త్ లైన్ వెబ్‌సైట్ పేర్కొంది...లి కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఈ లక్షణాల నుంచి ఉపశమనం పొందవచ్చు. తలనొప్పిని తగ్గించడంలో పొటాషియం చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. అలాగే కొబ్బరి నీళ్లలోని యాంటీ ఆక్సిడెంట్లు, మాంగనీస్ వంటివి టాక్సిన్లను బయటకు పంపడంలో కాలేయానికి సహాయపడతాయి. మాంగనీస్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేషన్ (మంట) లక్షణాలు ఉంటాయి. హ్యాంగోవర్ లక్షణాల చికిత్సలో ఇది ప్రయోజనకరం..అలాగే శరీరంలో ఎలక్ట్రోలైట్ల సమతుల్యత లోపించినప్పుడు కూడా తలనొప్పి, నీరసం, వికారం వంటివి కలుగుతాయి. అప్పుడు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల కాస్త కోలుకున్న అనుభూతి కలుగుతుంది.




# నిమ్స్ ఆస్పత్రిలో భారీ అగ్ని ప్రమాదం.?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

నిమ్స్ ఆస్పత్రిలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది.ఎమర్జెన్సీ వార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సిబ్బంది, పేషెంట్స్ భయాందోళనకు గురయ్యారు.వార్డుల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రమాద వివరాలు తెలియాల్సివుంది. హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఎమర్జెన్సీ వార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సిబ్బంది, పేషెంట్స్ భయాందోళనకు గురయ్యారు. వార్డుల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రమాద వివరాలు తెలియాల్సివుంది. ఐదోవ అంతస్తులోఅయితే ఐదొవ అంతస్థులో మంటలు చెలరేగినట్లు తెలుస్తుండగా ప్రాణనష్టంపై ఏమీ జరగనట్లు సమాచారం. కానీ ఎమర్జెన్సీ వార్డు కావడంతో పేషెంట్స్ ప్రాణభయంతో ఉక్కిరిబిక్కిరయ్యారని, పేషెంట్స్ కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఉలిక్కిపడి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

# బెంగాల్లో మమతాబెనర్జీ రాజకీయ కుయుక్తులు !

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా..అల్లర్లు పదేపదే చోటుచేసుకుంటున్నా..సిఎం మమతా బెనర్జీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది. తరచుగా అల్లర్లు జరుగుతున్నా వాటిని కఠినంగా అణచివేయడం లేదు. ఎప్పుడూ కేంద్రంపై తాచుపాములా బుసలు కొట్టడమే తప్ప అక్కడ శాంతిభద్రతలను కాపాడడంలో మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నారు. ఒకటికాదు..రెండు కాదు వరుస ఘటనలు అక్కడి ప్రశాంతతను దెబ్బతీస్తోంది. ఇదంతా కేవలం రాజకీయ ప్రాపకం కోసం చేస్తున్న ఎత్తుగడగా విమర్శలు ఉన్నాయి. వచ్చే యేడాది ఎన్నికల్లో మళ్లీ గెలవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ కుయుక్తులు పన్నుతున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారు జన్మించిన నేల ఇప్పుడు రక్తసిక్తంగా మారుతోంది. కేవలం రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న మమతకు స్వరాష్ట్రాన్ని అభివృద్ది చేయడంలో మాత్రం శ్రద్ధ లేకుండా పోయింది. అనేక సమస్యలు బెంగాల్‌ను ఆవరించాయి. ప్రధానంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయి. అత్యాచార ఘటనలు పెరిగాయి. బంగ్లా నుంచి చొరబాట్లు పెరిగాయి. అక్రమ వసలదారులు అక్కడ తిష్టవేసి, ఆధార్ సహా అన్నీ పొందుతున్నారు. వారిని తన్ని తరిమేమకుండా వారికి సౌకర్యాలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకున్న తీరు క్షమించరానిది. బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది ఏటా వస్తూనే ఉన్నారు. దీంతో స్థానికంగా అల్లర్లకు వారు కూడా కారణం అవుతున్నారు. మైనార్టీలను బుజ్జగించే పనిలో అక్రమ వలసదారులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమించాయి. సమస్యలను అర్థం చేసుకోకుండా కేంద్రాన్ని దుమ్మెత్తిపోయడం, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను తిట్టిపోయడంలో మమతా బెనర్జీ ఆరితేరారు. గతేడాది పార్ల మెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు విషయంలో నిజాయితీగా వ్యవహరించలేక పోయారు. అలాగే గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులోనూ కఠినంగా వ్యవహరించలేకపోయారు. ఇవి ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసింది. వీటికితోడు తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి. వీటిని అణచివేయకుండా కేంద్రాన్ని తిట్టిపోస్తూ... వక్ఫ్ చట్టం బెంగాల్లో అమలు కాదని ప్రకటన చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటనలో దేశవ్యాప్తంగా ఆందోళనలను చెలరేగాయి. కోల్‌కతాలో వైద్యుల నిరసనలు నెలలతరబడి సాగాయి. అయినా సిఎంగా మమతా బెనర్జీ సమర్థంగా వ్యవహరించలేకపోయారు. గత పదేళ్ల కాలంలో మొత్తం వ్యవహారాలను పరిశీలిస్తే కేవలం అధికార యావతప్ప మమతలో మరోటి కానరాదు. తన అధికారం నిలబెట్టుకునే÷–ందుకు ఆమె ఆందోళనలు ప్రోత్సహించడంతో పాటు..వాటిని ఉపేక్షిస్తారు. ఈ క్రమంలో తాజాగా వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. నిజానికి యూపిలాంటి రాష్ట్రాల్లో కూడా అల్లర్లు జరగలేదు. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షీదాబాద్, మాల్డా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడికాయి. ఈ అల్లర్ల వల్ల ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని

ముఖ్యమంత్రి మమత హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బెంగాల్లో మమతా బెనర్జీ ముందునుంచీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ

వచ్చారు. దీంతో అక్రమంగా వలసవచ్చిన వారు పాతుకు పోయారు. అల్లర్లలో వారే ప్రధాన పాత్ర పోషిస్తు న్నారని బిజెపి ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలపై పోరాటం చేస్తూనే ఉంది. మమత తీరును ఎండగడుతూ నే ఉంది. రోహింగ్యాలతో పాలు, అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. జరిగిన సంఘటనలకు బాధ్యత మీదంటే మీదే బాధ్యతంటూ ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి.

# 5 రోజులు బ్యాంకులు బంద్...

బ్యాంకుల్లో మీకు ఏదైనా పని ఉందా? కొత్త ఏడాదికి ముందు బ్యాంకుల్లో డిసెంబర్ 31 డెడ్‌లైన్స్ చాలానే ఉన్న సంగతి తెలిసిందే. ఆ పనులు చేసుకోవడానికి ఇంకా కొద్దిరోజులు మాత్రమే ఉంది. అయితే ఇప్పుడు క్రిస్‌మస్ పండగ సహా వీకెండ్ నేపథ్యంలో వరుసగా సెలవులు వస్తున్నాయి. అంతటా వరుసగా 3 రోజులు బ్యాంకులు బంద్ ఉండగా.. ఇంకా కొన్ని ప్రాంతాల్లో 5 రోజుల వరకు సెలవులు ఉండటం గమనార్హం. క్రిస్‌మస్ పండగ ఈ సారి సోమవారం వచ్చింది. దీంతో ఆ రోజు డిసెంబర్ 25న దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసివేసి ఉంటాయి. ఇక అంతకుముందు డిసెంబర్ 23న నాలుగో శనివారం, డిసెంబర్ 24న ఆదివారంతో కలిపి దేశవ్యాప్తంగా అన్ని చోట్లా వరుసగా 3 రోజుల పాటు బ్యాంకులు పనిచేయవన్నమాట. ఇది లాంగ్ వీకెండ్ అని చెప్పొచ్చు. అయితే కొన్ని రాష్ట్రాల్లో, కొన్ని ప్రాంతాల్లో చూసుకుంటే క్రిస్మస్ సహా స్థానిక పండగల నేపథ్యంలో 5 రోజుల వరకు బంద్ ఉన్నాయి. మరి ఈ నెలలో బ్యాంకులు ఆఖరి 10 రోజుల్లో ఎప్పుడెప్పుడు మూసివేసి ఉంటాయనే వివరాలు చూద్దాం.
బ్యాంకుల్లో చాలా మందికి ఎప్పుడూ ఏదో ఒక పని ఉంటుంది. డిసెంబర్ నెలతో ఈ సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో చాలా ఆర్థిక కార్యకలాపాల కోసం బ్యాంకులతో పని ఉంటుంది. అందుకే ఏ రోజు సెలవు ఉంటుందో.. ఏ రోజు బ్యాంకు పని చేస్తుందో తెలుసుకొని దానికి అనుగుణంగా షెడ్యూల్ చేసుకోవాలి. ఇంకా కొన్ని స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి వాటి గడువు కూడా చాలా బ్యాంకుల్లో డిసెంబర్ 31తో ముగుస్తోంది. అందుకే బ్యాంకు సెలవులు ఎప్పుడెప్పుడు ఎక్కడ ఉన్నాయో ఇక్కడ చూడండి.
క్రిస్‌మస్ బ్యాంక్ సెలవులు.. ఎక్కడ.. ఎలా..
డిసెంబర్ 25 - సోమవారం- దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్. డిసెంబర్ 26- మంగళవారం- క్రిస్‌మస్ సెలబ్రేషన్స్- మిజోరం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయల్లో బ్యాంకులు మూసివేసి ఉంటాయి. డిసెంబర్ 27- బుధవారం- క్రిస్‌మస్ సందర్భంగా



అరుణాచల్ ప్రదేశ్‌లో బ్యాంకులు బంద్. ఇక డిసెంబర్ 24న ఆదివారం, డిసెంబర్ 23 నాల్గవ శనివారం కాబట్టి.. ఇక్కడ 5 రోజుల వరకు సెలవులు ఉన్నాయని గమనించాలి. సమస్యలు ఎప్పుడు వస్తాయి, వాటి లక్షణాలు ఏంటి? అయితే బ్యాంకులకు సెలవులు ఉన్నప్పటికీ.. నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలు పనిచేస్తాయి. ఏటీఎం లు, డిపాజిట్ మెషీన్లు కూడా అందుబాటులో ఉంటాయి. ఏదైనా కచ్చితంగా బ్యాంకులు వెళ్లి చేసుకోవాల్సిన పనులకు మాత్రం ఆటంకం కలుగుతుంది. అందుకే.. బ్యాంక్ సెలవుల్ని బట్టి పనుల్ని షెడ్యూల్ చేసుకోవడం ఉత్తమం. ఇక వచ్చే ఏడాది కూడా జనవరి నెలలో బ్యాంకులకు చాలానే సెలవులు ఉంటాయని చెప్పొచ్చు. జనవరి 1 సహా సంక్రాంతి సెలవులు చాలా చోట్లే ఉంటాయి.

# ఇంకా పెరుగుతూనే ఉందిగా!

క్యాపిటల్ గూడ్స్ కేటగిరీ స్టాక్ తమ ఇన్వెస్టర్లకు అదిరే గుడ్‌న్యూస్ చెప్పింది. ఒక్క షేరుకు 4 షేర్లు బోనస్‌గా అందించనున్నట్లు తెలిపింది. దీంతో ఈ కంపెనీ షేర్లు దూసుకెళ్తున్నాయి. గత 5 రోజుల్లోనే ఏకంగా 20 శాతం పెరిగింది. 5 ఏళ్ల కాలంలో చూసుకుంటే 350 శాతం రిటర్న్స్ అందించింది. ఆ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకోండి మరి.
దేశంలో మరోసారి కరోనా మహమ్మారి విజృంభిస్తోందన్న వార్తల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ట్రేడింగ్ లో ఒక్కసారిగా కుప్పకూలాయి. ఇవాళ ఒడుదొడుకుల్లో ట్రేడింగ్ అవుతున్నాయి. అయితే ఇలాంటి పరిస్థితుల్లోనూ క్యాపిటల్ గూడ్స్ పరిశ్రమలో సలాసర్ టెక్నో ఇంజినీరింగ్ లిమిటెడ్ ( కంపెనీ స్టాక్ అదరగొడుతోంది. గడిచిన 5 రోజుల్లోనే ఏకంగా 20 శాతానికిపైగా పెరిగింది. అందుకు ప్రధాన కారణం ఈ సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు 4:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ప్రతిపాదించడమే. దీంతో ఈ టవర్ మేకింగ్ కంపెనీ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కంపెనీలో ఒక్క షేరు ఉన్న వారికి 4 షేర్లు ఉచితంగా బోనస్‌గా లభిస్తాయి. బుధవారం, డిసెంబర్ 20వ తేదీన జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు 4:1 నిష్పత్తిలో బోనస్ షేర్ల ఇష్యూకు ప్రతిపాదన చేసింది. ఒక్క ఈక్విటీ షేరు కలిగి ఉన్న షేర్ హోల్డర్లకు నాలుగు షేర్లు ఉచితంగా అందించనుంది. అయితే అర్హత ఉన్న షేర్ హోల్డర్లకు షేర్లు కేటాయించేందుకు రికార్డు తేదీని ఇంకా ఖరారు చేయాల్సి ఉంది. ఈ విషయాన్ని ఎక్స్ఛేంజీ ఫైలింగ్ లో సెపరేట్‌గా తెలియజేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. మొత్తంగా 126,28,21,120 ఈక్విటీ షేర్లను బోనస్ షేర్లుగా జారీ చేయాలని డైరెక్టర్ల బోర్డు ప్రతిపాదించింది. 2023 సెప్టెంబర్ 30 నాటికి అందుబాటులో ఉన్న కంపెనీ సెక్యూరిటీ ప్రీమియం ఖాతా నుంచి బోనస్ ఈక్విటీ షేర్లు జారీ చేస్తారు. సెప్టెంబర్ 30 నాటికి రూ. 38,450.07 లక్షల నిధులు ఉచిత నిల్వలుగా లేదా క్యాపిటలైజేషన్ కోసం అందుబాటులో ఉన్న షేర్ ప్రీమియంగా ఉంది. బోర్డ్ మీటింగ్ తేదీ నుండి 2 నెలలలోపు బోనస్ షేర్లను క్రెడిట్ చేయనుంది.



హైరిటర్న్స్.. గత 3 ఏళ్ల కాలంలో చూసుకుంటే ఈ స్టాక్ 408 శాతం పెరిగి ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రాబడిని అందించింది. గత ఐదు సంవత్సరాలలో 353 శాతం పెరిగింది. గత సంవత్సరంలో చూసుకుంటే 5.23 శాతం పెరిగింది. 2023 లో ఇప్పటివరకు 9.91 శాతం పెరిగింది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 64.75. 52 వారాల కనిష్ట స్థాయి రూ. 36.25 గా ఉంది. గురవారం ట్రేడింగ్ లో ఈ స్టాక్ 5.78 శాతం పెరిగి రూ. 63.10 వద్ద ట్రేడ్ అవుతోంది. 5 శాతం మేర పెరిగి అప్పర్ సర్క్యూట్ కొట్టింది. ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందించింది. మూడేళ్ల క్రితం ఇందులో రూ. 1లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు ఆ విలువ రూ. 5 లక్షల పైన ఉంటుంది. అంటే రూ.4 లక్షలు లాభాలు వచ్చాయి

# 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్..



ఐనాక్స్ ఇండియా ఐపీఓ అదరగొట్టింది. గురువారం రోజున స్టాక్ మార్కెట్లలో 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ఐపీఓ గరిష్ఠ ధరతో పోలిస్తే ఒక్కో షేరుపై రూ.290 మేర లాభాలు అందించింది. ఆ వివరాలు తెలుసుకుందాం.
ఐనాక్స్ ఇండియా ఐపీఓలో షేర్లు దక్కించుకున్న ఇన్వెస్టర్లకు హై రిటర్న్స్ అందించింది. ఈ రోజు స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అయిన ఐనాక్స్ ఇండియా ఐపీఓ భారీ లాభాలు అందించింది. ఐపీఓ ఇష్యూ ధర రూ. 660తో (అప్పర్ లిమిట్) తో పోలిస్తే ఏకంగా 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ఒక్కో షేరు ధర రూ. 949.65 వద్ద లిస్టింగ్ అయింది. అంటే ఒక్క షేరుపై ఏకంగా రూ.300 మేర లాభాలు వచ్చాయి. అయితే, మార్కెట్లలో కరోనా అనిశ్చితితో మళ్లీ కాస్త వెనక్కి తగ్గింది. ప్రస్తుతం నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలో 3 శాతం తగ్గి 921 స్థాయి వద్ద కొనసాగుతోంది. అయినప్పటికీ ఇన్వెస్టర్లకు మంచి లాభాలే అందించినట్లవుతుంది. ఐనాక్స్ ఇండియా ఐపీఓ డిసెంబర్ 14వ తేదీ నుంచి డిసెంబర్ 18 మధ్య సబ్ స్క్రిప్షన్ కు వచ్చింది. ఈ సందర్భంగా ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభించింది. 61.28 రెట్లు మేర సబ్‌స్క్రిప్షన్ అయింది. క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్స్ 147.80 రెట్లతో ముందు వరసలో ఉన్నారు. హై నెట్ వర్త్ ఇండివిద్యువల్, రిటైల్ ఇన్వెస్టర్స్ వరుసగా 53.20 రెట్లు, 15.3 రెట్లు సబ్ స్క్రైబ్ చేసుకున్నారు. ఐనాక్స్ ఇండియా క్రయోజనిక్ ఈక్విప్‌మెంట్ తయారీలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇస్రో కోసం ట్రెయిలర్ మౌంటెడ్ హైడ్రోజన్ ట్రాన్స్‌పోర్ట్ ట్యాంక్ తయారు చేసిన తొలి సంస్థగా ఐనాక్స్ ఇండియా నిలిచింది. గత ఆర్థిక ఏడాది చివరి త్రైమాసికంలో ఐనాక్స్ సీవీఏ కంపెనీ బలమైన ఫలితాలను ప్రకటించింది. 17 శాతం నెట్ ప్రాఫిట్ వృద్ధితో రూ.152.7 కోట్లు లాభాలు చూపించింది. అదే సమయంలో కంపెనీ రెవెన్యూ 23.4 శాతం పెరిగి రూ. 966 కోట్లుగా నమోదైంది. ఐపీఓ పరంగా చూసుకుంటే మార్కెట్లలో 75 -80 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అవుతుందని అంచనా వేసినా ప్రస్తుతం మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితులు ప్రతికూల ప్రభావం చూపాయి. దీంతో 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ప్రస్తుతం ప్రాఫిట్ బుకింగ్ సెటిమెంట్ కనిపిస్తోంది. దీంతో ఈ షేర్లు పడిపోతున్నాయని చెప్పవచ్చు. ఎన్ఎస్ఈలో ఇవాళ్టి ట్రేడింగ్ లో చూస్తే లిస్టింగ్ ప్రైస్ రూ.660గా ఉంది. అలాగే ఇంట్రాడే హై వాల్యూ రూ.979 స్థాయిని తాకింది. ప్రాఫిట్ బుకింగ్స్ తో ఒక స్థాయిలో రూ.855.10 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత కోలుకుని మళ్లీ రూ.921 స్థాయికి చేరింది. ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతోంది.

# డబ్బు ఆదా చేయొచ్చు!

డిసెంబర్ నెల చివరికి వచ్చేశాం. కొద్ది రోజుల్లోనే 2023 కు బై బై చెప్పేసి 2024 లోకి అడుగుపెట్టనున్నాం. కొత్త ఏడాదిలో తాము చేయాలనుకుంటున్న పనులు , ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించుకుంటారు చాలా మంది. అలాగే గత సంవత్సరంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుని ముందుకు సాగాలను భావిస్తారు. ఇది ఆర్థిక అంశాల్లో చాలా ముఖ్యమైన అంశం. అందుకే కొత్త ఏడాదిలో ఆర్థిక ప్రణాళిక సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. పెట్టుబడులను సమీక్షించుకుంటూ కొత్త పెట్టుబడులు, ఇతర అంశాలపై దృష్టి సారించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కొత్త ఏడాది మొత్తం ఆర్థిక స్వావలంబన సాధించడానికి ఏం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం. అందుకు కార్యాచరణ మూడు భాగాలుగా ఉంటుంది. అందులో మొదటిది తప్పనిసరిగా తీసుకోవలసిన జాగ్రత్తలు. రెండోది పెట్టుబడి మార్గాల్లో రాబడి సమీక్షించుకోవడం. మూడోది పెట్టుబడి లేదా ఖర్చుల సమతౌల్యం చూసుకోవాలి. పర్సనల్ ఫైనాన్స్ జాగ్రత్తల్లో మొదటి ముఖ్యమైన అంశం ఇన్సూరెన్స్. తగినంత జీవిత బీమా, ఆరోగ్య బీమా అనేది కచ్చితంగా ఉండాలి. ఈ విషయంలో ఎలాంటి ఏమరపాటు ఉండకూడదు. చాలా మంది ఇన్సూరెన్స్ భవిష్యత్తులో ఎప్పుడైనా అవసరం అనిపిస్తే తీసుకోవచ్చు లే అని వాయిదా వేస్తూంటారు. ఇది సరైన ఆలోచన కాదు. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా ఏటా పెరుగుతుందని గుర్తుంచుకోవాలి. అలాగే కొన్ని రకాల వ్యాధులకు బీమా కవరేజ్ వెంటనే అమల్లోకి రాదు. అందువల్ల అవసరాలకు సరిపోయే బీమా వెంటనే తీసుకోవాలి. పర్సనల్ ఫైనాన్స్ లో మరొక ముఖ్యమైన విషయం.. జీవిత భాగస్వామికి, ముఖ్యమైన వారికి మన పెట్టుబడి వివరాలపై అవగాహన ఉండాలి. ఏదైనా అనుకోని విపత్తు జరిగితే ముఖ్యమైన వివరాలు సులభంగా అందేలా చూసుకోవాలి.
పెట్టుబడి మార్గాల రాబడి సమీక్ష... పెట్టుబడి మీద రాబడిని అర్థం చేసుకోవడానికి వివిధ కొలమానాలు ఉంటాయి. వాటిలో ముఖ్య మైనవి మొత్తం రాబడి , వార్షిక వృద్ధి, ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్, ఎక్స్టెండెడ్ రేట్ ఆఫ్ రిటర్న్. అన్ని పెట్టుబడి మార్గాలకు ఒకే కొలమానాన్ని వాడలేము. ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు మొత్తం రాబడి, వార్షిక ప్రీమియంకు ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్, మ్యూచువల్ ఫండ్స్‌కు ఎక్స్టెండెడ్ రేట్ ఆఫ్ రిటర్న్ అనే కొలమానాలను ఉపయోగించాలి. మార్గంలో మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడి చేస్తే అవి ఏడాది దాటిన తర్వాత నుంచిగా గణించాలి.

# ఆ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ పెంచిన కేంద్రం..



మధ్యతరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నూతన సంవత్సరం వేళ గుడ్‌న్యూస్ చెప్పింది. చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన మూడేళ్ల టైమ్ డిపాజిట్ వడ్డీ రేట్లను పెంచింది. పోస్టాఫీసు ద్వారా అందుబాటులో ఉన్న ఈ స్కీమ్‌లో రూ.1 లక్ష డిపాజిట్ చేస్తే ఎంతొస్తుంది? తెలుసుకుందాం.
నూతన ఏడాదిలోకి అడుగుపెట్టబోయే ముందు సామాన్యులు, మధ్య తరగతి ప్రజలు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఆర్థిక భద్రత కల్పించేందుకు తీసుకొచ్చిన చిన్న మొత్తాల పొదుపు పథకాల్లోని రెండింటి వడ్డీ రేట్లను పెంచింది. అందులో ఒకటి సుకన్య సమృద్ధి యోజన కాగా.. మరొకటి పోస్టాఫీసు మూడేళ్ల టైమ్ డిపాజిట్ స్కీమ్. ఈ స్కీమ్స్ వడ్డీ రేట్లను జనవరి- మార్చి త్రైమాసికానికి గానూ 10- 20 బేసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు శుక్రవారమే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటన చేసింది. ఇప్పుడు మనం పోస్టాఫీసు మూడేళ్ల టైమ్ డిపాజిట్ గురించి తెలుసుకుందాం. ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో ప్రస్తుతం వస్తున్న వడ్డీ రేటు 7 శాతంగా ఉండగా.. దానిని 10 బేసిస్ పాయింట్లు పెంచుతూ 7.10 శాతానికి చేర్చింది. దీంతో ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసే వారికి అదనపు లబ్ధి కలగనుంది. మూడేళ్ల ఎఫ్‌డీ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేయాలనుకునే వారికి ఇదే మంచి అవకాశంగా చెప్పవచ్చు. చాలా బ్యాంకులకన్నా ఈ స్కీమ్ ద్వారా అధిక వడ్డీ రేట్లు కల్పిస్తోంది కేంద్రం. సాధారణ పౌరులకు ఇకపై గరిష్ఠంగా 7.1 వడ్డీ అందుతుంది. టైమ్ డిపాజిట్ స్కీమ్‌లో కనీసం రూ.1000తో ఖాతా తీసుకోవచ్చు. ఆపైన రూ.100 మల్టిపుల్‌తో ఎంతైనా ఇన్వెస్ట్ చేసేందుకు వీలుంటుంది. ఈ స్కీమ్ వడ్డీ రేట్లను త్రైమాసి కంగా లెక్కించి వార్షికంగా ఖాతాలో జమ చేస్తుంది కేంద్రం. ఈ స్కీమ్ గడువు ముగిసిన తర్వాత మరో మూడేళ్ల వరకు పొడిగించుకోవచ్చు. అయితే, మెచ్యూరిటీ నుంచి 18 నెలల్లోపు పొడిగించుకునేందుకు అవకాశం ఉంటుంది. అయితే, ఇందులో ప్రీమెచ్యూర్ చేసేందుకు ఏడాది వరకు ఆగాల్సి ఉంటుంది. అంటే అత్యవసరంగా డబ్బులు అవసరమైనప్పటికీ ఏడాది తర్వాత ముందస్తు విత్ డ్రా చేసుకోవచ్చు. అయితే, వడ్డీ రేటు తగ్గిపోతుందని గుర్తుంచుకోవాలి.
రూ.1 లక్ష డిపాజిట్ చేస్తే ఎంతొస్తుంది? పోస్టాఫీసులో అందుబాటులో ఉన్న మూడేళ్ల టైమ్ డిపాజిట్‌లో రూ.1 లక్ష ఇన్వెస్ట్ చేసినట్లయితే వారికి 7.1 శాతం వడ్డీ లభిస్తుంది. ఆన్‌లైన్ లో లభించే ఫిక్స్‌డ్ డిపాజిట్ కాలిక్యులేటర్ ప్రకారం చూసుకుంటే.. మూడేళ్ల తర్వాత వడ్డీ రూపంలో రూ.23 వేలకు పైగా లభిస్తాయి. అంటే మూడేళ్ల మెచ్యూరిటీ తర్వాత మొత్తంగా చేతికి రూ. 1,23,500 వరకు వస్తాయి. అదే రూ. 5 లక్షలు డిపాజిట్ చేసినట్లయితే, మెచ్యూరిటీ తర్వాత వడ్డీ రూపంలోనే రూ.1,17,500 పైగా లభిస్తాయి. మొత్తంగా రూ.6,17,500 వరకు లభిస్తాయి.

# ఏడాదిలో 307 శాతం లాభం..



తమ ఇన్వెస్టర్లకు ఒక్క ఏడాదిలోనే ఏకంగా 307 శాతం లాభాలు అందించింది ఓ స్మాల్ క్యాప్ కంపెనీ స్టాక్. ఇప్పుడు 1:10 రేషియోలో స్టాక్ స్ప్లిట్ ప్రకటించింది. అంటే ఒక షేరు ఉంటే 10 షేర్లుగా మారతాయి. ఈ కంపెనీ స్టాక్స్ గురించి ఇప్పుడే తెలుసుకోండి. స్మాల్ క్యాప్ కేటగిరీకి చెందిన ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ తమ ఇన్వెస్టర్లకు మంచి లాభాలు అందించింది. ఇప్పుడు స్టాక్ స్ప్లిట్ ప్రకటించింది. 1:10 నిష్పత్తిలో ఒక్కో స్టాక్‌ను 10 షేర్లుగా విభజించనుంది. ఇందుకు రికార్డు తేదీని జనవరి 11, 2024 గా నిర్ణయించింది. రికార్డు తేదీ నాటికి తమ డీమ్యాట్ ఖాతాలో ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ కంపెనీకి చెందిన షేర్లు కలిగి ఉన్న వారికి ఈ స్టాక్ స్ప్లిట్ వర్తిస్తుంది. అంటే ఒక షేరు ఉంటే 10 షేర్లుగా మారనున్నాయి. మరోవైపు.. ఫ్రాంక్లిన్ షేరు గత 5 రోజుల్లో సుమారు 4 శాతం మేర లభపడింది. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో కాస్త ఒడుదొడుకులైకు లోనై రూ. 43. 50 వద్ద స్థిరపడింది. ఈ మేరకు స్టాక్ స్ప్లిట్ గురించి డిసెంబర్ 28, 2023 నాటి కంపెనీ బీఎస్ఈ ఫైలింగ్ లో పేర్కొంది ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ కంపెనీ. సెబీ - లిస్టింగ్ ఆబ్లిగేషన్, డిస్‌క్లోజర్ అవసరాలు రెగ్యులేషన్ 42, 2015 నిబంధన ప్రకారం రూ. 10 ముఖ విలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరును రూ. 1 ఫేస్ వాల్యూ గల 10 షేర్లుగా విభజించనున్నట్లు తెలిపింది. అందుక జనవరి 11, 2024 ని రికార్డు తేదీగా నిర్ణయించినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఫ్రాంక్లిక్ పేర్కొంది. ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 47. 35గా ఉంది. అలాగే 52 వారాల కనిష్ఠ ధర రూ. 8.87గా ఉంది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 15. 74 కోట్లు. ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ షేర్లు గత 6 నెలల్లో 241 శాతం లాభపడ్డాయి. ఈ సంవత్సరం 307 శాతం పెరిగాయి. గత సంవత్సరంలో 326 శాతం రాబడిని అందించాయి. గత మూడు సంవత్సరాలలో చూసుకుంటే షేర్లు 220 శాతం పెరిగాయి. ఏడాది క్రితం ఈ కంపెనీలో రూ. 1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే ఇప్పుటు వాటి విలువ రూ. 4.07 లక్షల వరకు ్నంటుంది. అలాగే మూడేళ్ల క్రితం ఇన్వెస్ట చేసిన వారికి రూ. 3. 20 లక్షలు అవుతుంది. ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ గతంలో మురాద్ ప్రాపర్టీస్ అండ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ గా ఉండేది. ఫిబ్రవరి 08, 1983 న ఈ కంపెనీ ప్రారంభమైంది. కంపెనీ ప్రస్తుతం వ్యవసాయ వస్తువుల హోల్‌సేల్ ట్రేడింగ్, ఆభరణాల హోల్‌సేల్ ట్రేడింగ్ నిర్వహిస్తోంది.

# పీపీఎఫ్ ఇన్వెస్టర్లకు మళ్లీ నిరాశే..




చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ లో పెట్టుబడి పెట్టిన వారికి మరోసారి నిరాశే మిగిలింది. ఈసారైన వడ్డీ రేట్లు పెంచుతారని భావించిన వారికి కేంద్రం మొండి చేయి చూపించింది. వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఈ పరిస్థితుల్లో గరిష్ఠ రాబడి ఎలా పొందాలి?
చిన్న మొత్తాల పొదుపు పథకాలకు సంబంధించి ఈ ఆర్థిక ఏడాది 2023-24 చివరి త్రైమాసికా నికి గానూ వడ్డీ రేట్లను ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. జనవరి- మార్చి త్రైమాసికంలో సుకన్య సమృద్ధి యోజన సహా పోస్టాఫీసు మూడేళ్ల టైమ్ డిపాజిట్ వడ్డీ రేట్లను మాత్రమే పెంచింది. మిగిలిన వాటి వడ్డీ రేట్లను యథా తథంగా కొనసాగిస్తోంది. అయితే, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) వడ్డీ రేట్లను మాత్రమం 7.1 వద్దే ఉంచేసి ఇన్వెస్టర్లకు మరోసారి మొండి చేయి చూపించింది. గత కొన్ని త్రైమాసికాలుగా ఇదే వడ్డీ రేట్లను కొనసాగిస్తుండడం గమనార్హం. వచ్చే ఏడాదిలో సార్వత్రిక ఎన్నికలు ఉన్న క్రమంలో పీపీఎఫ్ వడ్డీ రేట్లను పెంచుతారని ఇన్వెస్టర్లు ఆశగా ఉన్నారు. కానీ, మరోసారి వారికి నిరాశే కలిగిస్తూ కేంద్రం వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నవారు ఇదే వడ్డీ రేటుతో ఏవిధంగా తమ రాబడిని పెంచుకోవచ్చు అనేది తెలుసుకుందాం. ట్యాక్స్, ఇన్వెస్ట్‌మెంట్ నిపుణుల ప్రకారం.. పీపీఎఫ్‌లో ఒకేసారి ఇన్వెస్ట్ చేయడంతో పాటు ఇన్‌స్టాల్మెంట్స్‌లోనూ ఇన్వెస్ట్ చేయవచ్చు. అయితే, ఈ స్కీమ్‌లో గరిష్ఠ ఇన్‌స్టాల్మెంట్స్ 12 మాత్రమేనని గుర్తుంచుకోవాలి. పెట్టుబడి పెట్టాలనుకునే వారు నెలలో ఒకటో తేదీ నుంచి నాలుగో తేదీలోపు ఇన్వెస్ట్ చేయాలను సూచిస్తున్నారు. దీంతో వడ్డీ లెక్కించడంలో మీ పెట్టుబడి మొత్తం లెక్కలోకి వస్తుంది. పీపీఎఫ్ వడ్డీ రేటు కాలిక్యులేషన్..
పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ వడ్డీ రేట్లు నెలలో 5వ తేదీ నుంచి చివరి తేదీ వరకు ఉన్న కనీస బ్యాలెన్స్‌ను లెక్కలోకి తీసుకుంటారు. దీని ప్రకారం పీపీఎఫ్ ఖాతాదారు 4వ తేదీలోపు ఇన్వెస్ట్ చేసినట్లయితే ఆ నగదుపైనా వడ్డీ వస్తుంది. ఉదాహరణకు ఒక ఇన్వెస్టర్ ఏప్రిల్ 4వ తేదీన ఇన్వెస్ట్ చేసినట్లియితే, అతనికి ఆ ఏప్రిల్ వడ్డీ వస్తుంది. అదే 5వ తేదీ తర్వాత చేసినట్లయితే మినిమమ్ బ్యాలెన్స్ తక్కువగా ఉండి వడ్డీ తగ్గిపోతుంది. ఈ స్కీమ్ ద్వారా ఇన్వెస్టర్లకు ఆదాయపు పన్ను సేవింగ్స్ పెట్టుబడిగా చూడవచ్చు. ఎవరైతే ఇందులో ఇన్‌స్టాల్మెంట్స్ లో ఇన్వెస్ట్ చేస్తారో వారు నెలలో 1వ తేదీ నుంచి 4వ తేదీ మధ్యలోనే ఇన్వెస్ట్ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. పీపీఎఫ్ అకౌంట్ ప్రభుత్వ బ్యాంకులతో పాటు ప్రైవేట్ బ్యాంకుల్లోనూ తీసుకోవచ్చు. ఈ స్కీమ్ మెచ్యూరిటీ పీరియడ్ 15 ఏళ్లుగా ఉంటుంది. కనీసం రూ.100 పెట్టి పీపీఎఫ్ ఖాతా తీసుకునేందుకు వీలుంటుంది. అయితే, ఒక ఆర్థిక ఏడాదిలో కనీసం రూ.500 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. అలా అయితేనే మీ పీపీఎఫ్ అకౌంట్ యాక్టివ్ మోడ్‌లో ఉంటుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టంలోని 80సీ ప్రకారం ఒక వ్యక్తి పీపీఎఫ్ ఖాతాలో ఇన్వెస్ట్ చేయడం ద్వారా రూ.1.50 లక్షల వరకు పన్ను ప్రయోజనాలు పొందవచ్చు


# తగ్గిన బంగారం ధర.. వెండి డౌన్..

పసిడి ప్రియులకు శుభవార్త. బంగారం కొనుగోలు చేయాలనుకుని ధరల పెరుగుదలతో వెనకడుగు వేస్తున్న వారికి ఇదే మంచ ఛాన్స్. 10 రోజుల తర్వాత బంగారం ధరలు దిగివచ్చాయి. రికార్డు గరిష్ఠాలకు చేరిన గోల్డ్ రేట్లు ఇవాళ తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్ల గోల్డ్ రేట్లు కాస్త తగ్గడంతో దేశీయంగానూ పడిపోయాయి. నూతన ఏడాదిలోకి అడుగుపెట్టబోయే ముందు బంగారం ధరలు కాస్త శాంతించడం ఊరట కలిగించే విషయమనే చెప్పాలి. గత పది రోజులుగా ధరలు పెరుగుతూ వచ్చిన క్రమంలో పసిడి కొనుగోలుదారులు వెనకడుగు వేశారు. అయితే, అలాంటి వారికి ఇదే మంచి ఛాన్స్. ధరలు మళ్లీ పెరగక ముందే కొనుగోలు చేయడం మంచిది. మరోవైపు.. వెండి రేట్లు సైతం ఇవాళ భారీగానే దిగివచ్చాయి. కిలో వెండి రేటు ఇవాళ రూ.1300 మేర పడిపోయింది. అంతకు ముందు వారంలో చూస్తే ఒక రోజు దిగితే ఒకరోజు పెరుగుతూ రికార్డు స్థాయిలో ట్రేడింగ్ జరిగింది. ఇవాళ ఒక్కసారిగా దిగిరావడంతో వెండి ప్రియులకు సైతం ఊరట లభించినట్లయింది.
అంతర్జాతీయ మార్కెట్లో ఇవాళ గోల్డ్ రేట్లు కాస్త శాంతించాయి. క్రితం రేటుతో పోలిస్తే ఇవాళ 4 డాలర్ల వరకు దిగివచ్చాయి. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 2063 డాలర్ల వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 23.81 డాలర్ల వద్ద ఉంది. మరోవైపు.. భారత కరెన్సీ రూపాయి మారకం విలువ రూ. 83. 268 వద్ద కొనసాగుతోంది.
హైదరాబాద్‌లో ధర... హైదరాబాద్ బులియన్ మార్కెట్ల బంగారం ధరలు 10 రోజుల తర్వాత దిగివచ్చాయి. డిసెంబర్ 20 తర్వాత వరుసగా పెరుగుతూ వచ్చిన గోల్డ్ రేట్లు ఇవాళ తగ్గి కాస్త ఉపశమనం కల్పించాయి. ఇవాళ 22 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 350 తగ్గి రూ. 58 వేల 550కి దిగివచ్చాయి. ఇక 24 క్యారెట్ల బంగారం రేటు తులానికి రూ.380 మేర తగ్గి రూ. 63 వేల 870 వద్దకు చేరింది. మరోవైపు ఢిల్లీ మార్కెట్లో 22 క్యారెట్ల బంగారం రేటు తులానికి రూ. 350 తగ్గి రూ. 58 వేల 700 వద్దకి దిగివచ్చింది. ఇక 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 430 మేర తగ్గి రూ. 63 వేల 970 స్థాయికి పడిపోయింది
రూ.1300 తగ్గిన వెండి రేటు... బంగారం దారిలోనే నడుస్తూ వెండి రేటు సైతం ఇవాళ భారీగానే దిగివచ్చింది. కిలో వెండి రేటు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో ఇవాళ రూ.1300 మేర పడిపోయి రూ. 79 వేల 700 వద్దకు దిగివచ్చింది. ఇక దేశ రాజధాని ఢిల్లీ మార్కెట్లో ఇవాళ కిలో వెండి రేటు రూ. 1200 మేర పడిపోయింది. ప్రస్తుతం రూ. 78 వేల 300 వద్ద ట్రేడింగ్ అవుతోంది.



ఊర్వశీ రౌతేలా వ్యాఖ్యలపై టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఆమె మాటలను సరిగ్గా అర్థం చేసుకోవాలని కోరింది.

# ‘స్పిరిట్’ పూర్తి చేశాకే?



ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న రెండు సినిమాలు ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్నాయి. ఒకటి ‘ది రాజాసాబ్’ కాగా, మరొకటి హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా. మరో సినిమా ‘స్పిరిట్’తోపాటు, ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందనున్న సినిమా కూడా ప్రారంభానికి సిద్ధం అవుతున్నాయి. ఆయా సినిమాల చిత్రీకరణలు, నిర్మాణానంతర పనుల్లో ఆలస్యం కారణంగా... కథానాయకులు, దర్శకుల ప్రాధాన్యాలు మారుతుంటాయి. ఈ క్రమంలో అనూహ్యంగా కొత్త ప్రాజెక్టులు తెరపైకొస్తుంటాయి. అలా టాలీవుడ్‌లో ప్రస్తుతం పలు కలయికలు ప్రచారంలో ఉన్నాయి. ‘స్పిరిట్’ ఆలస్యం అవుతుండడంతో కథానాయకుడు ప్రభాస్‌కి సంబంధించి, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా చేయనున్న సినిమాల గురించి పలు ఊహాగానాలు ప్రచారంలోకి వస్తున్నాయి. ‘స్పిరిట్’ స్థానంలో వీళ్లిద్దరూ వేరే ప్రాజెక్టుల్ని పట్టాలెక్కిస్తారనేది వాటి సారాంశం. అయితే ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా ఇద్దరూ కూడా ‘స్పిరిట్’ పూర్తి చేశాకే ఇతర ప్రాజెక్టులపైన దృష్టిపెట్టనున్నట్టు తెలిసింది. ఇటీవలే ఈ సినిమా కోసం లొకేషన్ల ఎంపికపై కసరత్తులు కూడా పూర్తయ్యాయి. త్వరలోనే ఈ సినిమా పట్టాలెక్కనుందని తెలిసింది. ఇందులో ప్రభాస్ పోలీస్ అధికారిగా నటించనున్నారు.

# ‘డాన్ 3’లో శార్వరీ

మరి కొద్దిరోజుల్లో ‘ఆల్ఫా’ సినిమాతో తనలోని యాక్షన్ కోణాన్ని సినీ ప్రియులకు పరిచయం చేయనున్న కథానాయిక శార్వరీ వాఘ్. ఇప్పుడామె మరో భారీ ప్రాజెక్టులో భాగమైనట్లు తెలుస్తోంది. బాలీవుడ్ కథానాయకుడు రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం ‘డాన్ 3’. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఫర్హాన్ అక్తర్ రూపొందిస్తున్నారు. రితేశ్ సిధ్వానీ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో కథానాయిక శార్వరీ వాఘ్ కీలక పాత్రలో నటించనున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాల సమాచారం. గతంలో విడుదలై విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న ‘డాన్’ ఫ్రాంచైజీలో భాగంగా రూపొందుతున్న చిత్రమిది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా ఈ ఏడాదిలోనే చిత్రీకరణను ప్రారంభించుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఫర్హాన్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.




# ఎన్ని నిందలు వేసినా ఏమీ అనుకోను



ఏఆర్ రెహమాన్‌ను ఉద్దేశించి ప్రముఖ గాయకుడు అభిజీత్ ఇటీవల విమర్శలు చేసిన విషయం తెలిసిందే. దీనిని ఉద్దేశించి రెహమాన్ తాజాగా స్పందించారు. ఎన్ని విషయాల్లో తనని తప్పుపట్టినా తాను ఏమీ అనుకోనని అన్నారు. ప్రతిఒక్కరికీ ఒక్కో అభిప్రాయం ఉంటుందని.. దానిని తప్పుపట్టాల్సిన అవసరం లేదని వెల్లడించారు. “అన్ని విషయాలకు నన్ను తప్పుపట్టడం బాగానే ఉంది. అభిజీత్ నాపై ఎలాంటి విమర్శలు చేసినా నేను ఆయన్ని గౌరవిస్తూనే ఉంటా. ఆయన అంటే నాకెంతో అభిమానం. ప్రేమతో ఆయనకు స్వీట్స్ పంపుతా. నా వర్క్‌పై ఆయనకు ఉన్న అభిప్రాయాన్ని ఆవిధంగా బయటపెట్టారు. దానిని నేను ఏమాత్రం తప్పుపట్టను. ఎందుకంటే ప్రతి విషయంలో ఒక్కొక్కరికి ఒక్కో అభిప్రాయం ఉంటుంది” అని రెహమాన్ అన్నారు.

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అభిజీత్ సంగీత రంగంలో వస్తోన్న మార్పులపై స్పందించారు. ఇందులోభాగంగా ఆయన ఏఆర్ రెహమాన్ గురించి మాట్లాడారు. రెహమాన్ ఎక్కువగా టెక్నాలజీపై ఆధారపడుతున్నారని విమర్శించారు. గాయనీగాయకులకు బదులు.. టెక్నాలజీని ఉపయోగించి ఆయన మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారన్నారు. దానివల్ల ఎంతోమందికి ఉపాధి లేకుండా పోతుందని తెలిపారు. ఈ వ్యాఖ్యల పైనా రెహమాన్ మాట్లాడారు. ఇప్పటికే తాను ఒక మహిళా ఆర్కెస్ట్రా బృందాన్ని సిద్ధం చేసినట్లు వెల్లడించారు. “దుబాయ్ వేదికగా ఇటీవల ఒక మహిళా ఆర్కెస్ట్రా బృందాన్ని సిద్ధం చేశా. అందులో సుమారు 60 మంది మహిళలు ఉన్నారు. వారికి ఉద్యోగాలు ఇచ్చి ప్రతి నెలా జీతం ఇస్తున్నా. వాళ్ల కోసం ఆరోగ్య, జీవిత బీమా కడుతున్నా. అంతేకాకుండా ‘పొన్నియిన్ సెల్వన్’, ‘ఛావా’ వంటి చిత్రాల కోసం వర్క్ చేసినప్పుడు సుమారు 200 మంది సంగీతకారులను అందులో భాగం చేశా. కొన్నిసార్లు కేవలం పాటల కోసమే 100 మందికి పైగా వర్క్ చేస్తుంటారు. ఆ విషయాలను నేను ఎక్కడా బయటపెట్టను. అలాగే దానికి సంబంధించిన ఫొటోలనూ పంచుకోను. కాబట్టి ఎవరికీ నా వర్కింగ్ స్టైల్ గురించి పెద్దగా అవగాహన ఉండదు” అని ఆయన వివరణ ఇచ్చారు.

# పవన్ కుమారుడిని కాపాడిన భారత కార్మికులకు.. సింగపూర్ ప్రభుత్వం అవార్డు



ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ స్కూల్లో ఏప్రిల్ 8న జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కోలుకుంటున్నాడు. ఈ ప్రమాదం నుంచి మార్క్ సహా కొంతమంది చిన్నారులను నలుగురు భారతీయ వలస కార్మికులు కాపాడారు. ఇటీవల సింగపూర్ ప్రభుత్వం వారిని సత్కరించింది. తాజాగా వారికి ‘లైఫ్ సేవర్’ అవార్డును ప్రదానం చేసింది. వారి ప్రాణాలు పణంగాపెట్టి పిల్లలను రక్షించినందుకు ఈ అవార్డును ప్రదానం చేసినట్లు సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ పేర్కొంది.

ఈ ప్రమాదంపై కార్మికులు మాట్లాడుతూ.. “మేము చూసేసరికి గదిలో పిల్లలు భయంతో వణుకుతూ, అరుస్తూ కనిపించారు. మూడో అంతస్తు నుంచి కొందరు పిల్లలు దూకేయాలని చూశారు. మేం వాళ్లతో మాట్లాడి దూకకుండా చూశాం. తర్వాత వారిని కిందకు తీసుకొచ్చాం. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. ఆమెను కాపాడలేకపోయినందుకు ఇప్పటికీ బాధపడుతున్నాం” అని

# ‘45’ చిత్రీకరణలో ఉన్నప్పుడే నాకు క్యాన్సర్ అని తెలిసింది!

## ప్రముఖ కన్నడ నటుడు శివరాజ్‌కుమార్



కథే ఈ సినిమాకి హీరో అని చెప్పారు ప్రముఖ కన్నడ నటుడు శివ రాజ్ కుమార్. కన్నడ అగ్ర నటులు ఉపేంద్ర, రాజ్.బి శెట్టితో కలిసి ఆయన నటించిన చిత్రమే ‘45’. ప్రముఖ సంగీత దర్శకుడు అర్జున్ జన్యా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఉమా రమేశ్ రెడ్డి, ఎం.రమేశ్ రెడ్డి నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల హైదరాబాద్‌లో టీజర్ విడుదల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శివరాజ్ కుమార్ మాట్లాడుతూ “నాలుగు నుంచి ఐదు నిమిషాలు ఈ కథని వినిపించారు అర్జున్ జన్యా. అందుకే ఈ సినిమాకి ‘45’ అని పేరు పెట్టుకున్నాం. ఉపేంద్రతో కలిసి నటించడం సంతోషంగా ఉంది. ఈ సినిమా చిత్రీకరణలో ఉన్నప్పుడే నాకు క్యాన్సర్ అని తెలిసింది. కీమోథెరపి తీసుకుంటూనే చిత్రీకరణలో పాల్గొన్నాను” అన్నారు. ఉపేంద్ర మాట్లాడుతూ “శివరాజ్ కుమార్‌తో ఈ సినిమాలో నటించడం సంతోషంగా ఉంది” అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ “ఒక్క సన్నివేశం కూడా వృథా కాకుండా, ప్రీ విజువలైజేషన్‌తో ముందే సినిమాని చూసుకుని ఆ తర్వాత చిత్రీకరణ చేశాం” అన్నారు. సనాతన ధర్మం ప్రస్తావన ఈ సినిమాకి కీలకం అని చెప్పారు చిత్ర నిర్మాత.



# మండు వేసవిలో చల్ల గాలిలా...

## సారంగపాణి జాతకం

తెలుగు నటులున్న అచ్చ తెలుగు సినిమానే మా ‘సారంగపాణి జాతకం’ అన్నారు మోహనకృష్ణ ఇంద్రగంటి. క్రైమ్ అంశంతో కామెడీ సినిమాని తెరకెక్కించామని చెప్పారు. ఆయన దర్శకత్వంలో... ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా రూపొందిన చిత్రమిది. శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కథానాయకుడు ప్రియదర్శి మాట్లాడుతూ “మండు వేసవిలో చల్లటి గాలి వీస్తే ఎంత ప్రశాంతంగా, మనసుకు ఎంత ఆనందంగా ఉంటుందో ఈ సినిమా అలాంటి అనుభూతిని పంచుతుంది” అన్నారు.

# దిల్ రాజు ఏఐ కంపెనీ




ఎంటర్టైన్ మెంట్ రంగం ఎప్పటికప్పుడు కొత్త పుంతలు తొక్కుతోంది. దశాబ్దానికో కొత్త ట్రెండ్ వస్తోంది. అలా ఇప్పుడు ఏఐ హవా కొనసాగుతోంది. భవిష్యత్తులో మార్కెట్ ని శాసించేది అంతా ఇదేనని అంతా ఫిక్స్ అయ్యారు కూడా. ఇప్పటికే పలు బడా సంస్థలు దీనిమీద కోట్లు వెచ్చిస్తున్నాయి. తాజాగా స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు కూడా ఏఐ పవర్ మీడియా కంపెనీని అనౌన్స్ చేశాడు. అంతేకాక ప్రముఖ కంపెనీతో భారీ ఒప్పందం కూడా కుదుర్చుకున్నాడు .

మారుతున్న టెక్నాలజీని సినీరంగంలో కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

ఈ విషయాన్ని తెలియజేస్తు దిల్ రాజు కంపెనీ వదిలిని వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టాలీవుడ్ సినిమాల్లో ఏఐ టెక్నాలజీకి సంబంధించిన పనులు చేసే ‘క్వాంటమ్ AI గ్లోబల్’తో కలిసి.. తన కొత్త A% స్టూడియోను ప్రారంభించబోతున్నట్లు వీడియో ద్వారా తెలియచేశాడు. సినిమా ప్రస్థానం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు వచ్చిన మార్పులను ఈ చిన్నవీడియోలో చూపించారు. ఇప్పుడు ఏఐ అన్నిరంగాలను శాసిస్తుండటంతో... దిల్ రాజు ఈ కంపెనీని ఏర్పాటు చేస్తున్నాడట. దీని పూర్తి వివరాలు మే 4న ప్రకటిస్తారట. కామన్ గా దిల్ రాజు ఏడాదికి కనీసం ఆరేడు సినిమాలు తీయగల సత్తా ఉన్న నిర్మాత. సో తన సొంత సినిమాలన్నింటిలో ఇప్పుడు ఏఐ టెక్నాలజీతో ఉపయోగించే ఛాన్స్ కనిపిస్తోంది. డబ్బింగ్ నుంచి విజువల్ ఎఫెక్స్ వరకూ ఎలాంటి వర్క్ నైనా ఏఐతో చేసుకునే అవకాశం ఉంది. అందుకే టాలీవుడ్ కు ఇది కచ్చితంగా ఉపయోగపడుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు రాజు. ప్రస్తుతం దిల్ రాజు ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్?గా ఉన్నారు. మరోవైపు భారీ బడ్జెట్ సినిమాలు నిర్మిస్తూ, పంపిణీ చేస్తు బిజీగా ఉన్న ఆయన కొత్త కంపెనీకి శ్రీకారం చుట్టడం ఆయన ముందు చూపును తెలియచేస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,